## కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028

పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక



## కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028

పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



సంపుటి : 02 సంచిక :109 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, మంగళవారం.11.03.2025 పేజీలు :8, వెల : రూ.4


## పవన్ కళ్యాణ్ వల్లనే..చంద్రబాబు సీఎం అయ్యాడు : నాదెండ్ల !



అమరావతి, పలనాడు జ్యోతి : జనసేన ఎమ్మెల్యే, మంత్రి నాదెండ్ల మనోహర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాడు అంటే పవన్ కళ్యాణ్ వల్లనేననంటూ బాంబ్ పేల్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది అంటే అది కేవలం జనసేన పార్టీ వల్లనేనన్నారు. తాజాగా కాకినాడలో కార్యకర్తల సమావేశంలో జనసేన ఎమ్మెల్యే, మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై ఇంకా టీడీపీ స్పందించలేదు.

పిఠాపురం ప్రజలకు కృతజ్ఞతలు

పిఠాపురం పవన్ కళ్యాణ్ అడ్డా అన్నారు. వర్మ చాలా సీనియర్ పొలిటీషియన్ అని కొనియాడారు. వాళ్ళ పార్టీ ఆయన విషయం లో నిర్ణయం తీసుకుంటుంది. ఆ పార్టీ అంతర్గత వ్యవహారం అన్నారు. వర్మ ని గౌరవించడం లో మాకు ఎటువంటి అభ్యంతరం లేదని క్లారిటీ ఇచ్చారు. వర్మ కి చెక్ పెట్టాల్సిన అవసరం ఏమి ఉంటుందని చురకలు అంటించారు. పవన్ సెక్యూరిటీ విషయంలో డిపార్ట్మెంట్ తో పాటు పార్టీ పరంగా మేము కూడా చూసుకుంటామని ప్రకటించారు. సభా ప్రాంగణం లో 75 సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. పిఠాపురం ప్రజలకు కృతజ్ఞతలు చెప్పడానికి ఈ సభ ఏర్పాటు చేసామని వివరించారు.

## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన నామినేషన్ల పర్వం...

అమరావతి,హైదరాబాద్, పలనాడు జ్యోతి బీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించేశాయి. నేటితో నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ అవడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యింది. తెలంగాణలోని 5, ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

ఇక తెలంగాణలో ఎమ్మెల్సీలు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్ పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఇందులో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎగ్గె మల్లేశం గత ఏడాదే కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా రియాజుల్ హసన్ మజ్లిస్ నేత కాగా, మిగిలిన ముగ్గురు బీఆర్ఎస్ నేతలు. అటు ఏపీలో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్‌బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది. దీంతో తెలంగాణలో ఐదు, ఏపీలో ఐదు స్థానాలకు ఇప్పటికే నోటిషన్ విడుదలైంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో జనసేన తరపున నాగబాబు, టీడీపీ తరపున బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మ, బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు పేర్లను ఖరారు చేశారు. ఇప్పటికే నాగబాబు నామినేషన్ వేయగా.. మిగిలిన నలుగురు అభ్యర్థులు ఈరోజు అసెంబ్లీ కమిటీ హాలులో నామినేషన్ వేశారు. పొత్తులో భాగంగా ఐదు ఎమ్మెల్సీ




స్థానాల్లో రెండింటిలో జనసేన, బీజేపీ అభ్యర్థులు బరిలో దిగారు. ఇక మిగిలిన మూడు స్థానాల్లో ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల నడుమ సమతూకం పాటిస్తూ చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని బీసీలకు కేటాయించగా.. ఒక స్థానాన్ని ఎస్సీ మహిళకు ఇచ్చింది. తెలుగుదేశం తరపున ఎమ్మెల్సీలుగా కావలి గ్రీష్మ, బీదా రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అభ్యర్థులకు మద్దతుగా నారా లోకేష్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, విష్ణుకుమార్ రాజు, రఘురామకృష్ణంరాజు, పితాని సత్యనారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పల్లా శ్రీనివాస్, టీడీ జనార్దన్, కురుగొండ్ల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి తదితరులు వచ్చారు. అలాగే అసెంబ్లీ కమిటీ హాల్లో బీజేపీ అభ్యర్థి సోమివీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. మంత్రులు కందుల దుర్గేష్ ,సత్య కుమార్ యాదవ్, పల్లా శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక రేపు నామినేషన్లను పరిశీలించనున్నారు. ఈ నెల 13న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీ. అయితే విపక్షం నుంచి పోటీ లేనందున ఎన్నిక ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది.

తెలంగాణలో తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు గాను మూడు స్థానాల్లో కాంగ్రెస్ తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లు ఖరారయ్యాయి. పొత్తులో భాగంగా సీపీఐకి ఒక స్థానాన్ని కేటాయించింది. సీపీఐ తరఫున నెల్లికంటి సత్యాన్ని బరిలోకి దిగారు. వీరంతా నేడు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీపీఐ నేతలు హాజరయ్యారు. అలాగే బీఆర్ఎస్ తన అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ కుమార్ పేరును ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు పాల్గొన్నారు.

ఐదు స్థానాలకు ఐదు మంది అభ్యర్థులు ఎమ్మెల్యేల సంతకాలతో నామినేషన్లు దాఖలు చేశారు. ముగ్గురు ఇండిపెండెంట్‌లు ఒక్క ఎమ్మెల్యే సంతకం లేకుండా నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం నామినేషన్ల పరిశీలించనున్న అధకారులు.. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లను తిరస్కరించనున్నారు. 13న ముగియనున్న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుండగా.. ఆ తర్వాత అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ వెల్లడించనుంది.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు - కూటమి అభ్యర్థుల నామినేషన్

అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులు నేడు నామినేషన్ దాఖలు చేశారు. తెలుగుదేశం తరపున కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడులు నామినేషన్ దాఖలు చేయగా, బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు నామినేషన్ వేశారు. అసెంబ్లీ ఆవరణలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అభ్యర్థులకు మద్దతుగా మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, పీతాని సత్యనారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పల్లా శ్రీనివాస్, టీడీ జనార్దన్, కురుగొండ్ల రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి తదితరులు వచ్చారు. జోన్ 4 పరిధిలో గత ఎన్నికల్లో టిక్కెట్లు సర్దుబాటులో తలెత్తిన ఇబ్బందులకు ఎమ్మెల్సీ ఎంపికతో న్యాయం చేశారని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీదా రవిచంద్ర యాదవ్ చెప్పారు. బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ రాజకీయ అవకాశాలు కల్పిస్తూనే ఉందన్నారు. టీడీపీ బీసీల పార్టీ అనటానికి ఇదే నిదర్శనమని వెల్లడించారు. ఎస్సీ మహిళ అయిన తనకు అవకాశం కల్పించిన చంద్రబాబు, లోకేశ్కు కావలి గ్రీష్మ కృతజ్ఞతలు తెలిపారు. నిండు గర్భిణీ, దళిత మహిళ అయిన తనను ఎంతో అవమానించేలా సాక్షి పత్రికలో తనపై కథనం రాశారని, భ్రష్టు పట్టిన విధానాలను ఇంకా వైఎస్సార్సీపీ కొనసాగిస్తోందని విమర్శించారు. దిగజారుడు రాజకీయాలు కొనసాగిస్తే ఆ 11 స్థానాలు కూడా మిగలవని హెచ్చరించారు. వైఎస్సార్సీపీ సక్రమ పాలన చేయలేదు కాబట్టే గత ఎన్నికల్లో దళితుల తిరుగుబాటు ఎలా ఉంటుందో చూపించారన్నారు. డబ్బు, గాడ్ ఫాదర్ లేకపోయినా తనకు రెండోసారి అవకాశం కల్పించిన చంద్రబాబు, లోకేశ్లకు




బీటీ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. తనకు వచ్చిన అవకాశం చిన్న విషయం కాదని, బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశంలో ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ దఫాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండగా పొత్తు ధర్మంలో భాగంగా తెలుగుదేశం మూడు స్థానాలతో సరిపెట్టుకుంది. మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలకు చెరో స్థానాన్ని కేటాయించింది. జనసేన తరపున ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సోదరుడు కొణిదెల నాగబాబును ఆ పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించగా ఆయన ఇప్పటికే నామినేషన్ కూడా వేశారు. బీజేపీ తరపున సోము వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు.

## కేంద్ర వివక్షతోనే ఆర్థిక సంక్షోభం - కేటీఆర్ గురించి మాట్లాడడం వేస్ట్: రేవంత్ రెడ్డి

### కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడ
### హక్కుల కోసం పోరాడదాం అంటే..
### విపక్షాలు కుంటి సాకులతో దూరం
### సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, పలనాడు జ్యోతి : కేసులకు భయపడే కేటీఆర్ తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.. నేరాలు చేసే వాళ్లే కేసులకు భయపడతారని, తాను కాదని తెల్చి చెప్పారు.. రేవంత్ టీడీఆర్ స్కామ్ చేయనున్నారంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ స్పందిస్తూ, అసలు కేటీఆర్ గురించి మాట్లాడటం వేస్ట్ అని అన్నారు.

కిషన్ రెడ్డి గారూ మీరు తెచ్చిన మెట్రో ఎక్కడ .

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాష్ట్రానికి మెట్రో తానే తీసుకొచ్చానని చెప్పుకుంటున్నారని, ఆయన తెచ్చిన మెట్రో ఎక్కడుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణకు నిధులు తీసుకొస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తామని అన్నారు. ఎనిమిది మంది బిజెపి ఎంపిలున్నా రాష్ట్రానికి ఒక్క పైసా తీసుకురాలేదని రేవంత్ మండి పడ్డారు.. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్రమంత్రులున్నా ఎటువంటి ప్రయోజనం లేదన్నారు..

అభివృద్ధి కోసం అఖిల పక్షం నిర్వహిస్తే ..

రాష్ట్ర అభివృద్ధి కోసం అఖిలపక్ష భేటీ నిర్వహిస్తే.. రాలేదని దుయ్యబట్టారు రేవంత్ . హైదరాబాద్ కు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ వస్తే ఈటల వచ్చారు కానీ కిషన్ రెడ్డి రాలేదని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అఖిల పక్షంపై ఆలస్యంగా సమాచారం ఇచ్చారనే అనుకుందామని.. మరి ఖట్టర్ కూడా ముందుగా సమాచారం ఇచ్చి వచ్చారా అని సెటైర్లు వేశారు. రాష్ట్రాలను కేంద్ర సమానంగా చూడటం లేదని అంటూ గుజరాత్‌కు బుల్లెట్ ట్రైన్ ఇచ్చారని, తెలంగాణ కు ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు. తెలంగాణ కడుతున్న పన్నులు ఎంత.. తిరిగి కేంద్ర తమకు కేటాయిస్తున్న నిధులపై తాన చర్చకు సిద్ధమని పేర్కొన్నారు రేవంత్ .

## అవినీతి విషయంలో సహించేది లేదు..

అమరావతి, పలనాడు జ్యోతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు , కార్యక్రమాల నిర్వహణపై ఆయా శాఖల మంత్రులు , ఉన్నతాధికారులతో సోమవారం సమీక్ష నిర్వించారు . వివిధ పథకాల అమల్లో లబ్దిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో సమీక్ష జరిపారు. ప్రతి వారం నాలుగు శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేస్తున్నారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలు చేయడం ప్రధాన లక్ష్యమని సూచించారు.


ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖల్లో సేవలపై వచ్చిన రిపోర్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పదే పదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సూచించారు. కింది స్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విషయంలో ఏమాత్రం సహించవద్దని అధికారులను అదేశించారు. కరెప్షన్ అనేది ఒక జబ్బులాంటిదని...దాన్ని పూర్తిగా నివారించాల్సిందేనని సీఎం వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో జరిగిన రివ్యూ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, మంత్రి అనగాని సత్యప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

బలహీనవర్గాలకు పెద్దపీట..

కాగా బలహీనవర్గాలకు పెద్దపీట.. ప్రాంతాల నడుమ సమతూకం.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారులో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పాటించిన ప్రధాన కొలమానాలు ఇవే.. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల నడుమ సమతూకం పాటిస్తూ చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేశారు. టీడీపీ ఆవిర్భావం నుంచీ బీసీలకు పెద్దపీట వేస్తోంది. ఈ క్రమంలో తాజాగా ప్రకటించిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండింటిని బీసీలకు కేటాయించింది. ఒక స్థానాన్ని ఎస్సీ మహిళకు ఇచ్చింది. వీరిలో బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మ ఉన్నారు.

కలిసొచ్చిన కలుపుగోలు

కావలి నియోజకవర్గానికి చెందిన బీద రవిచంద్రయాదవ్ టీడీపీకి తొలినుంచీ విధేయుడిగా ఉంటున్నారు. బీసీ సామాజికవర్గానికి చెందిన రవిచంద్ర ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడిగా చేశారు. జిల్లాలో నాయకుల మధ్య ఎన్ని విభేదాలున్నా రవిచంద్ర విషయంలో అందరి నడుమ



ఏకాభిప్రాయం ఉంటుంది. అందరినీ కలుపుకొని వెళ్లడం.. పార్టీకి ట్రబుల్ షూటర్‌గా పనిచేయడం బీద రవిచంద్రను ఎమ్మెల్సీ రేసులో విజయం సాధించేలా చేశాయి. 2015లో ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేసిన రవిచంద్రకు మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు.

బలమైన గళం వినిపించేందుకు

పార్టీలో యువరక్తాన్ని తీసుకురావాలన్న ఆలోచనతోపాటు ఎస్సీ మహిళకు ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో శ్రీకాకుళానికి చెందిన కావలి గ్రీష్మకు ఎమ్మెల్సీ అవకాశం దక్కింది. మండలిలో వైసీపీకి ఆధిక్యం ఉండటం.. వారి తరఫున గట్టిగా మాట్లాడే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో ధీటుగా ఎదుర్కోవాలంటే టీడీపీ నుంచి బలమైన గళాన్ని వినిపించే వారు ఉండాలన్న ఉద్దేశంతో ఫైర్ బ్రాండ్‌గా పేరుపొందిన కావలి గ్రీష్మకు అవకాశం కల్పించారు. గ్రీష్మ గత ఎన్నికల్లో రాజాం నియోజకవర్గం టికెట్ ఆశించారు. గ్రీష్మ తల్లి ప్రతిభా భారతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకులపై గ్రీష్మ విరుచుకుపడిన తీరు.. ఒంగోలులో నిర్వహించిన మహానాడులో వైసీపీ నాయకులను సవాల్ చేస్తూ తొడకొట్టిన తీరు ఆమెను పార్టీలో ఫైర్ బ్రాండ్‌గా నిలిపాయి. 2017లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన గ్రీష్మ రాజాం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జిగా చేశారు. పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్నారు. కూటమి అధికారంలోకి రాగానే గ్రీష్మను ఏపీ మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్‌పర్సన్‌గా నియమించారు. తాజాగా ఆమెకు ఎమ్మెల్సీ అవకాశాన్ని ఇచ్చారు.

## ఆందోళన వద్దు న్యాయం చేస్తాం - ఆశావాహులకు నారా లోకేష్ భరోసా..
## అందరికీ పదవులు వస్తాయ్ ఆ దిశగానే చంద్రబాబు అడుగులు మంత్రి నారా లోకేష్

అమరావతి, పలనాడు జ్యోతి : బలహీనవర్గాలకు ఎమ్మెల్సీలుగా ప్రాధాన్యం కల్పించి తెలుగుదేశం పార్టీ వారి పట్ల ఉన్న చిత్తశుద్ధిని మరోమారు చాటుకుందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇవాళ విలేకరులతో చిట్ చాట్ చేశారు. శాసనమండలిలో గొంతెత్తే యువ మహిళలను ప్రోత్సహించేందుకు గ్రీష్మకు అవకాశం కల్పించామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పార్టీ పట్ల బీదా రవిచంద్ర, బీటీ నాయుడులు చూపిన విధేయత అందరికీ తెలిసిందేనన్నారు. దశల వారీగా కష్టపడిన అందరికీ పదవులు వస్తాయని తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. బీద రవిచంద్రకు మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు. లోకేష్‌ను మర్యాద పూర్వకంగా బీద రవిచంద్ర కలిశారు. ప్రజాసమస్యలను శాసన మండలి దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేయాలని లోకేష్ కోరారు.

ఒక్కొక్క సమస్య పరిష్కరిస్తున్నాం..

కాగా, ఉపాధ్యాయుల సమస్యలను ఓ క్రమపద్ధతిలో పరిష్కరించామని వెల్లడించారు. అంగన్?వాడీలకు సంబంధించిన నాలుగు సమస్యలు పరిష్కరించామని అన్నారు. ఈ నెల 19వ తేదీన మల్లవల్లిలో జరిగే అశోక్ లైల్యాండ్ ప్రారంభోత్సవంలో తాను పాల్గొంటున్నానని తెలిపారు. ఏపీకి పెట్టుబడులు ఓ క్రమపద్ధతిలో ఒక్కొక్కటిగా తెస్తున్నామని



చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టినవాళ్లకు ఇవ్వాల్సిన రాయితీల్లో 50శాతం వాటా అడిగారని కొందరు పారిశ్రామికవేత్తలు తమ దృష్టికి తెస్తున్నారన్నారు. ఏపీలో ఇక అలాంటి పరిస్థితులు ఉండబోవని, వారికి హామీ ఇచ్చి ఒప్పిస్తున్నామని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను జగన్ ప్రభుత్వం రూ.4500కోట్లు పెట్టి దిగిపోయిందని ఆరోపించారు. చిక్కీ, గుడ్లు, స్కూల్ కిట్స్‌లో రివర్స్ టెండరింగ్ లేకుండా రూ.1000 కోట్లను తమ ప్రభుత్వం ఆదా చేసిందని తెలిపారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్‌లోనూ నాణ్యత పెంచామని మంత్రి స్పష్టం చేశారు.

## దేశ వ్యాప్తంగా చైతన్య విద్యా సంస్థలపై ఐటి దాడులు

హైదరాబాద్, పలనాడు జ్యోతి : దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య విద్యాసంస్థలపై ఐటి సోదాలు చేపట్టారు.. తెలంగాణ , ఏపీ , ఢిల్లీ , ముంబై , బెంగుళూరు , చెన్నై లో ఏకకాలంలో ఐటి అధికారులు నేటి ఉదయం నుంచి సోదాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగినట్టు అధికారులు గుర్తించినట్టు సమాచారం. కాగా నీట్, జేఈఈ వంటి పరీక్షల కోసం ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కళాశాలలో జాయిన్ చేస్తూ ఉంటారు. అయితే గత కొంతకాలంగా ఈ కళాశాలల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుండటంతో పలువురు తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రానికి భారీగా ఫిర్యాదులు చేశారు. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వ అధికారులు ఏకకాలంలో దేశంలోని పలు నగరాలలో ఉన్న ఈ కాలేజీలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పలు కాలేజీలకు అనుమతులు లేవని, హాస్టల్ భవనాలకు అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని తేలింది. అదేవిధంగా పరిమితికి మించి విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకుంటున్నారని అధికారులు గుర్తించారు. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
మంగళవారం.11.03.2025

# ఆర్థిక మాంద్యంలోకి అమెరికా? అయినా టారిఫ్లపై తగ్గేదేలే! ట్రంప్ ఫైనల్ ప్లాన్ అదే!

అమెరికా, పలనాడు జ్యోతి : అధికారంలోకి వచ్చీ రాగానే పలు దేశాలపై ఎడాపెడా సుంకాలు విధిస్తున్న డొనాల్డ్ ట్రంప్ వైఖరితో అమెరికాకే నష్టం జరుగుతుందనే అంచనాలు వెలువడుతున్నాయి. అమెరికా పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలపై 25 శాతం అదనపు సుంకాలు విధించిన ట్రంప్ చైనాపై 20శాతం సుంకాలను అమల్లోకి తెచ్చారు. దీంతో ఆయా దేశాలు అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించాయి. మెక్సికో, కెనడాలపై విధించిన టారిఫ్‌లను వాయిదా వేసిన ట్రంప్ ఏప్రిల్ 2 నుంచి మాత్రం అన్ని దేశాలపై సుంకాలు అమల్లోకి వస్తాయని చెబుతున్నారు. ట్రంప్ సుంకాలు విధించే దేశాల జాబితాలో భారత్ కూడా ఉంది. ట్రంప్ దూకుడుతో అమెరికా ఆర్థిక వ్యవస్థ ప్రతికూలతను ఎదుర్కొంటోంది. గతవారం అమెరికా మార్కెట్లు భారీగా నష్టపోయాయి. ద్రవ్యోల్బణం ప్రభావంతో అమెరికాలో ఇప్పటికే వినిమయం తగ్గింది. గత నెలలో అమెరికా వినిమయ మార్కెట్ రెండేళ్ల కనిష్టానికి పతనమైంది. సుంకాలు అమలులోకి వస్తే ధరలు మరింత పెరుగుతాయనే భయాలు నెలకొన్నాయి.

ట్రంప్– తగ్గేదేలే?

ప్రభుత్వ రంగ విభాగాల్లో లేఆఫ్‌లు కూడా ఆర్థిక అనిశ్చితికి కారణంగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో అమెరికా వృద్ధిరేటు 2.4 శాతానికి తగ్గొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అట్లాంటా ఫెడరల్ రిజర్వు మోడల్ కూడా ఈ మేరకు సంకేతాలు ఇచ్చింది. ట్రంప్ మాత్రం తగ్గిదేలేదంటున్నారు. టారిఫ్‌ల కారణంగా ధరలు పెరుగుతాయనే ఆందోళనను తోసిపుచ్చారు. ఆర్థిక మాంద్యం వచ్చే అవకాశాలను మాత్రం ట్రంప్ తోసిపుచ్చలేదు. అంతిమంగా అమెరికాకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ సుంకాలపై స్పందించారు. ఏప్రిల్ 2 నుంచి పరస్పర సుంకాలు అమల్లోకి వస్తాయన్న ఆయన మనపై ఎంత టారిఫ్‌లు విధిస్తే మనమూ వారి నుంచి అంతే వసూలు చేస్తామని పునరుద్ఘాటించారు. ఆర్థికమాంద్యం తలెత్తే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు ఇలాంటి అంచనాలను తాను ఇష్టపడనని చెప్పారు. ఎన్నో సంస్కరణలు చేపడుతున్నామన్న ట్రంప్ అమెరికాలోకి సంపదను తిరిగి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇది చాలా పెద్ద అంశం కావడం వల్ల కొంత సమయం పడుతుందన్నారు.



ఫైనల్ ప్లాన్ అదే!

"వందల బిలియన్ డాలర్లను టారిఫ్‌ల రూపంలో మనం తీసుకుంటాం. అందువల్ల మనం మరింత ధనికులుగా మారతాం. ఆ డబ్బునంతా ఎక్కడ ఖర్చు పెడతామో నీకు తెలియదు. నువ్వు చూస్తూ ఉండు, మేము భారీగా ఉద్యోగాలు కల్పిస్తాం, పరిశ్రమలను తెరుస్తాం. ఇది చాలా గొప్పగా ఉంటుంది." అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు.

ఆర్థిక మాంద్యం తప్పదా?

సాధారణంగా ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం, నిరుద్యోగం పెరిగిపోవడం ఆర్థికమాంద్యానికి దారితీస్తాయి. ప్రస్తుతం అమెరికాలో నిరుద్యోగ రేటు ఎక్కువగా ఉంది. ప్రతీకార సుంకాలు ధరల పెరుగుదలకు దారితీస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ట్రంప్ యంత్రాంగం అంతా బాగానే ఉంటుందని చెబుతోంది. కొవిడ్ 19 కారణంగా 2020లో అమెరికా ఆర్థిక మాంద్యంలోకి జారుకుంది. ఆ సమయంలో వ్యాపారాలు మూతపడడం వల్ల ఆర్థిక వ్యవస్థ స్తంభించింది. ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కోల్పోయారు.

# 'ఆడుదాం ఆంధ్రా' .. వైసిపి ప్రభుత్వంలో రూ.కోట్లు స్వాహా

**అవకతవకలపై నిగ్గు తేలుస్తాం**
**గత ప్రభుత్వ హయాంలో నిధులు దుర్వినియోగం**
**క్రీడల కోసం ఏకంగా రూ.120 కోట్లు కేటాయింపు**
**క్రీడాకారులకు అందని పారితోషికాలు**
**వైసీపీ కార్యకర్తల కోసమే ఈ పోటీలు**
**వాలీబాల్ అంటే తెలియని రోజా పోటీలు నిర్వహించడం విడ్డూరం**
**దీనిపై హౌజ్ కమిటీ వేశాం.. నివేదిక రాగానే చర్యలు**
**అసెంబ్లీలో వివరాలు వెల్లడించిన మంత్రి రాం ప్రసాద్ రెడ్డి**
**ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై అసెంబ్లీలో కీలక చర్చ**

వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్రా అంటూ ఆ పార్టీ నేతలు యువత జీవితాలతో ఆడుకున్నారని అసెంబ్లీలో తెలుగుదేశం ఎమ్మెల్యేలు మండిపడ్డారు. ఆట వస్తువులు, బ్రాండ్ అంబాసిడర్ల కోసం రూ.120 కోట్లు కేటాయించామని చెప్పి నిధులను మింగేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంపై చాలా అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. పరికరాలు, ఆట వస్తువులు ఏమైపోయాయో తెలియడం లేదని చెప్పారు. ఆడుదాం ఆంధ్రాపై పూర్తిస్థాయి విచారణ జరపాలని ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు కోరారు. వీటికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి సమాధానమిచ్చారు. దీనిపై నిగ్గుతేల్చి సభాసంఘానికి నివేదించే అంశాన్ని పరిశీలిస్తామని మండిపల్లి తెలిపారు. ఈ క్రమంలోనే సమగ్ర విచారణ జరిపి ప్రజలకు నిజాలు చెప్పాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు.



అమరావతి, పలనాడు జ్యోతి : ఆడుదాం ఆంధ్ర' పేరుతో గత వైసీపీ ప్రభుత్వం నిర్వహించిన క్రీడా పోటీలలో భారీ స్కాం జరిగిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. దీనిపై విచారణకు విజిలెన్స్ కమిటీకి, హౌస్ కమిటీకి ఆదేశాలిచ్చామన్నారు. నివేదిక రాగానే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు మంత్రి.. కాగా అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు టీడీపీ సభ్యులు ఈ అంశాన్ని లేవనెత్తారు.

'ఆడుదాం ఆంధ్ర' పేరుతో విపక్షాలతోనే ఆట : అఖిల ప్రియ

ముందుగా మాజీ మంత్రి అఖిల ప్రియ మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్ర' అనే పేరుతో గత జగన్ ప్రభుత్వం ఆంధ్రాతోనే ఆడుకుందని, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని కాపాడుతుందని చెప్పారు. ఫుట్‌బాల్‌కు, వాలీబాల్‌కు తేడా తెలియని అప్పటి మంత్రి ఆర్కే రోజా రూ.120 కోట్లతో గేమ్స్ నిర్వహించారని విమర్శించారు. క్రీడాకారుల గుర్తింపు ఎక్కడా జరగలేదని చెప్పారు. మిగతా స్కాంలకు ఈ స్కాంకు చాలా తేడా ఉ ందన్నారు. మిగతా స్కాంల మాదిరి కాకుండా కళ్ల ముందు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఇందులో అవినీతి జరిగిందని ఆరోపించారు. 'ఆడుదాం ఆంధ్ర' నిధులను మిస్ యూజ్ చేశారని మండిపడ్డారు. వలంటీర్ల ద్వారా ఫేక్ ఆధార్ కార్డులు తీసుకొని రిజిస్టర్ చేశారని మాజీ మంత్రి అఖిల ప్రియ అన్నారు.

క్రీడాకారులకు డబ్బులు ఇవ్వలేదు

పబ్లిసిటీకి రూ.35 కోట్లు స్టిక్కర్‌లకు, సోషల్ మీడియాకు, హోర్డింగ్‌లకు ఖర్చు చేశారని మాజీ మంత్రి అఖిల ప్రియ ఆరోపించారు. గెలిచిన క్రీడాకారులకు రూ.12 కోట్లు అకౌంట్లలో వైసీపీ ప్రభుత్వం వేయలేదని గుర్తుచేశారు. విశాఖపట్నంలో క్లోజింగ్ సెర్మనీ పెట్టి ముందు రూ. 2 కోట్లు అని ఆ తర్వాత.. మరో రూ.3 కోట్లు శాంక్షన్ చేసి ప్రైవేటు సెక్యూరిటీని పెట్టారన్నారు. విలేజ్ సచివాలయాల్లో 15000 సచివాలయాలు పార్టిసిపేట్ చేస్తే 35 లక్షల మంది చూడటానికి వచ్చారని చెప్పారు. విశాఖపట్నంలో 35 వేల మంది ఆడియన్స్‌తో కార్యక్రమం చేస్తే అప్పటి సీఎం జగన్ రాలేదని చెప్పారు. విశాఖపట్నంలో పార్టిసిపేట్ చేసిన వారు ఎంత మంది అని ప్రశ్నించారు. ఆ వివరాలపై సంబంధిత అధికారులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అడిగితే.. వాటిని డిలీట్ చేశారని అధికారులు చెప్పారని అన్నారు. రూ.400 కోట్లు దీనిలో స్కాం జరిగిందని తెలిపారు. దీనికోసం జిల్లాల నిధులను కూడా ఈ కార్యక్రమానికి వాడారని తెలుస్తోందని అఖిల ప్రియ అన్నారు.

క్రీడాకారులకు అవమానం : ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడారు. 'ఆడుదాం ఆంధ్రా' అనే కార్యక్రమం పెట్టి క్రీడలను అపహాస్యం చేశారన్నారు. ఎన్నికల ముందు యువతను ప్రలోభ పెట్టేందుకు ఈ కార్యక్రమం తెచ్చారని ఆరోపించారు. తప్పుడు రిజిస్ట్రేషన్లతో విజేతలను ప్రకటించి కనీసం లెక్కలు కూడా చూపించలేకపోయారని మండిపడ్డారు. నాణ్యత లేని కిట్లు, క్రీడా పరికరాలు, రవాణా చార్జీలు, భోజన వసతి పేరుతో కోట్లకు పైగా కమీషన్లు దోచుకున్నారని ఆరోపించారు. 'ఆడుదాం ఆంధ్రా ' ముగింపు కార్యక్రమాలకు వీఐపీల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నారు. సీఐడీ విచారణ ఒక్కరోజు మాత్రమే జరిగిందని తెలిపారు. అధికార పక్షం అవినీతిపై ప్రజల ముందు పెట్టాలని ఎమ్మెల్యే గౌతు శిరీష డిమాండ్ చేశారు.

యువత జీవితాలతో ఆటలు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

తెలుగుదేశం పార్టీ రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ,. రాష్ట్ర యువత జీవితాలతో 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో మాజీ ముఖ్యమంత్రి జగన్, మాజీ మంత్రి రోజా, శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిలు ఆడుకున్నారని విమర్శించారు. వైసీపీ అగ్రనేతల ఆధ్వర్యంలో అవినీతికి బరితెగించారని చెప్పారు. దీనివెనుక తాడేపల్లి ప్యాలెస్ ఉందని విమర్శలు చేశారు. 120 మంది బ్రాండ్ అంబాసిడర్‌లు ఈ క్రీడలకు నియమించారని తెలిపారు. వారు ఎవరు, వారి అర్హత ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికోట్లు పెట్టి 'ఆడుదాం ఆంధ్ర' కోసం క్రీడాకారులకు కావాల్సిన మెటీరియల్స్ కొన్నారు. అవి ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. సచివాలయ సిబ్బందితో ఈ ఆటలు ఆడించారని విమర్శించారు. సరిగ్గా ఎన్నికల ముందు యువతను ప్రలోభ పెట్టే కార్యక్రమం చేశారని మండిపడ్డారు. 'ఆడుదాం ఆంధ్ర' కోసం ఎన్ని టీంలు వచ్చాయి, ఎంత మంది ఆడారు, పారితోషికం ఎంతో చెప్పాలని నిలదీశారు. ప్రజా సొమ్మును కొల్లగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు డిమాండ్ చేశారు

విచారణ జరుగుతుంది : మంత్రి రాం ప్రసాద్ రెడ్డి

దీనిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమాధానం ఇస్తూ,. గత జగన్ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రూ. 119.19కోట్లు కేటాయించిందని.. దానిలో ఖర్చు చేసింది రూ. 119.11 కోట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 47 రోజుల్లో పూర్తిచేశారని చెప్పారు. ఈ మొత్తం నిధులను ఆర్ అండ్ బీ, స్పోర్ట్ శాఖ, జిల్లా కలెక్టర్‌ల ద్వారా ఖర్చు చేశారని గుర్తుచేశారు. స్పోర్ట్స్ కిట్‌ల కోసం రూ.38.55 కోట్లు, టీషర్ట్‌లు, క్యాప్‌ల కోసం రూ. 34.2 కోట్లు, జిల్లా కలెక్టర్‌లు, స్పోర్ట్స్ అకౌంట్స్‌కు రూ.40.93 కోట్లు డిపాజిట్ చేశారని .. దానిలో రూ.21 కోట్లు ఆఫ్ సైటింగ్ చార్జీల కోసం ఖర్చు చేశారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. అయితే ఈ ఖర్చులన్నీ కూడా ఫేక్ అని, వాటిపై విచారణ చేస్తున్నామని తెలిపారు

భారీ స్థాయిలో అవినీతి

ప్రైజ్ మనీ కోసం రూ.12.21 కోట్లు 41 రోజుల్లోనే ఖర్చు చేశారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడాశాఖ మంత్రిగా చెబుతున్నా పేద క్రీడాకారుల భవిష్యత్తుతో వైసీపీ ప్రభుత్వం ఆడుకుందని విమర్శించారు. ఈ విషయంపై మాట్లాడాలంటే తనకే సిగ్గుగా ఉందని అన్నారు. 'ఆడుదాం ఆంధ్ర'లో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపించారు. 45రోజుల్లోనే విజిలెన్స్ కమిటీకి, హౌస్ కమిటీకి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎవరైతే దోషులు ఉంటారో వారి పేర్లు బయట పెడుతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. అనంతరం అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కల్పించుకుని మాట్లాడారు. 'ఆడుదాం ఆంధ్ర'పై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అయ్యన్న పాత్రుడు అన్నారు.

# పిఠాపురం పవన్ అడ్డా – వర్మకు చెక్ పెట్టాల్సిన అవసరం ఏముంది?: మంత్రి నాదెండ్ల

అమరావతి, పలనాడు జ్యోతి : పిఠాపురం పవన్‌కల్యాణ్ అడ్డా అని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. వర్మకు చెక్ పెట్టాల్సిన అవసరం ఏముంది? వర్మ అంశం టీడీపీ అంతర్గత వ్యవహారమన్నారు. ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల అంశంపై ఆయన స్పందించారు. అమరావతిలో మీడియాతో ఆయన మాట్లాడారు. పిఠాపురం తెలుగుదేశం సీనియర్ నేత వర్మకు చెక్ పెట్టాల్సిన అవసరం తమకు లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. వర్మ పట్ల తమ పార్టీకి ఎప్పుడూ గౌరవం ఉంటుందన్నారు. వర్మకు న్యాయం జరగాలని మనోహర్ ఆకాంక్షించారు. ఈనెల 14న సాయంత్రం 4 గంటలకు పిఠాపురం మండలం చిత్రాడలో జనసేన ఆవిర్భావ సభ నిర్వహిస్తామని తెలిపారు. పిఠాపురం ప్రజలకు కృతజ్ఞత చెప్పేందుకే దీన్ని ఏర్పాటు చేశామని వెల్లడించారు. సభ పూర్తయ్యాక పారిశుద్ధ్య బాధ్యత కూడా తీసుకుంటామన్నారు. పర్యావరణం గురించి ఏ పార్టీ ఇంతలా ఆలోచించదన్నారు.

వర్మ కీలక వ్యాఖ్యలు : సీఎం చంద్రబాబు నిర్ణయానికి ఎప్పుడూ కట్టుబడి ఉ ంటానని పిఠాపురం టీడీపీ ఇన్‌ఛార్జి వర్మ అన్నారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశమైన వర్మ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ దక్కకపోవడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో కొన్ని ఇబ్బందులుంటాయని చంద్రబాబు నిర్ణయం వెనక పరిస్థితి అర్థం చేసుకుంటానన్నారు. నియోజకవర్గ స్థాయిలోనే పదవులు విభజించాలంటే మదనపడతాం, అటువంటిది రాష్ట్రవ్యాప్తంగా పదవులు ఇవ్వాలంటే అనేక ఇబ్బందులు ఉంటాయన్నారు.



ఆ పరిస్థితులను తాము అర్థం చేసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో 23 సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో సమస్యలపై పని చేశాం అని గుర్తు చేసుకున్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా గొప్ప అవకాశంగానే భావిస్తానని తెలిపారు. అలాగే యువనాయకుడు లోకేశ్ ఆదేశాలను తాను, తన కుటుంబం, పిఠాపురం నియోజకవర్గం టీడీపీ నాయకత్వం ఎప్పుడూ పాటిస్తామని వెల్లడించారు.

# అమరావతి రుణాలు ఏపీ అప్పుల పరిధిలోకి రావు – స్పష్టం చేసిన కేంద్రం

అమరావతి, పలనాడు జ్యోతి : రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలు ఏపీ అప్పుల పరిమితిలోకి రావని కేంద్ర ఆర్థికశాఖ స్పష్టం చేసింది. ఈ రుణాలను ఏపీ అప్పుల పరిమితిలోకి లెక్కించకూడదని నిర్ణయించినట్లు పార్లమెంటులో స్పష్టం చేసింది. లోక్‌సభలో తిరుపతి వైఎస్సార్సీపీ ఎంపీ గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక గ్రాంట్స్ : ఏపీ రాజధానిగా ప్రకటించిన అమరావతి నిర్మాణానికి విదేశీ సంస్థల నుంచి తీసుకునే రుణాలేవీ ఆ రాష్ట్ర అప్పుల పరిధిలోకి రావని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో అత్యవసర మౌలిక వసతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సాయం గ్రాంట్స్ కింద రూ.2,500 కోట్లు ఇచ్చిందని చెప్పారు. అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కార్యక్రమం, అమరావతి సమ్మిళిత, సుస్థిర రాజధాని నగర అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రూ.6,700 కోట్ల చొప్పున రుణాన్ని ఆమోదించడం, సంతకం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహాయం చేసిందని వెల్లడించింది. అమరావతి అభివృద్ధి వేగవంతం : ఏపీ ప్రభుత్వం అనుకున్న విధంగా అమరావతి ప్రభుత్వ సముదాయంలో ముఖ్యమైన మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఈ రుణంతోపాటు, ఇతర అంశాలు ఉపయోగపడతాయని పేర్కొంది. ప్రపంచ బ్యాంకు రుణం ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం ఫిబ్రవరి 10 నుంచి అమల్లోకి వచ్చాయన్న కేంద్ర ఆర్థిక శాఖ, ఈ రుణాలకు సంబంధించిన పంపిణీ ఇంకా



జరగలేదంది. ప్రస్తుత ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 10 శాతానికి మించకుండా గరిష్ఠంగా రూ.1,500 కోట్లను ప్రత్యేక సాయం గ్రాంట్‌గా ఆంధ్రప్రదేశ్‌కు "కౌంటర్ పార్ట్ ఫండింగ్" సమకూర్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రుణం మంజూరు చేసేటప్పుడు రూపొందించిన మార్గదర్శకాలు, షరతులను అనుసరించి నిధుల వినియోగ పర్యవేక్షణ జరుగుతుందని కేంద్రమంత్రి వెల్లడించారు.

# మంగళగిరిలో ఉచిత విద్యుత్ బస్సు సేవలు – ప్రారంభించిన మంత్రి లోకేశ్

అమరావతి, పలనాడు జ్యోతి : మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత విద్యుత్ బస్సు సేవలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఎయిమ్స్ ఆసుపత్రి, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తుల కోసం వీటిని ఏర్పాటు చేశారు. సీఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాలని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ మంత్రి లోకేశ్ కోరారు. ఆయన విజ్ఞప్తిపై స్పందించిన ఎంఈఐఎల్ ఫౌండేషన్ రూ. 2.4కోట్ల విలువైన రెండు అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులు అందజేసింది. వీటిలో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్కు నడుస్తుంది. మరో బస్సు మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడి వరకూ నడపనున్నారు. ఎయిమ్స్కు వెళ్లే బస్సు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ, పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రయాణికులకు ఉచితంగా సేవలందించనుంది.

ప్రతీ బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఒకసారి ఫుల్ ఛార్జింగ్తో 150 కి.మీ. వరకు నడవగలదని అధికారులు తెలిపారు. ఈ బస్సులలో డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్, రియల్–టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్, రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో




భద్రతా ప్రమాణాలు పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ సీఎండీ ప్రదీప్, ఎయిమ్స్ డైరెక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. కోటిరెడ్డిలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ వేదికగా గంగానది నీటిపై వాదనను సమర్ధించుకున్న కేంద్రం

న్యూఢిల్లీ :పలనాడు జ్యోతి: గంగానది నీటిపై సోమవారం పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం మరోసారి తన వాదనను సమర్థించుకుంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) ఇచ్చిన కొత్త నివేదికను ఉటంకిస్తూ.. ప్రయాగ్‌రాజ్‌లోని గంగానది నీరు స్నానానికి అనువుగానే ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం చెప్పుకొచ్చింది. గంగానది నీటిని శుభ్రం చేసేందుకు 2022–23, 2023–24 మరియు 2024–25లో జాతీయ మిషన్ (ఎన్‌ఎంసిజి)కి మొత్తం రూ.7,421 కోట్లు కేటాయించినట్లు తెలిపింది. సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి) ఎంపి ఆనంద్ భదౌరియా, కాంగ్రెస్ ఎంపి కె.సుధాకరన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ సమాధానమిచ్చారు. సిపిసిబి నివేదిక ప్రకారం పర్యవేక్షించిన అన్ని ప్రదేశాలలో పిహెచ్ విలువలు (పిహెచ్), కరిగిన ఆక్సీజన్ (డిఒ), జీవ ఆక్సీజన్ డిమాండ్ (బిఒడి), కొలిఫాం బ్యాక్టీరియా (ఎఫ్‌సి) నగటు విలువలు స్నానానికి



అనుమతించదగిన పరిమితుల్లోనే ఉన్నాయని అన్నారు. ఫిబ్రవరి 3న సిపిసిబి ఒక నివేదికలో కుంభమేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్‌లోని అనేక ప్రాంతాల్లోని నీటిలో మల కోలిఫాం స్థాయిలు అధికంగా ఉండటం వలన ప్రాథమికంగా స్నానపు నీరు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి)కి తెలిపింది. అయితే కుంభమేళాలో నీటి నాణ్యత స్నానానికి అనుకూలంగానే ఉందని, గణాంక విశ్లేషణలో తేలిందని సిపిసిబి ఫిబ్రవరి 28న ఎన్‌జిటికి కొత్త నివేదికను సమర్పించిన సంగతి తెలిసిందే. వేర్వేరు తేదీలలో ఒకే ప్రాంతం నుండి మరియు ఒకే రోజున వేర్వేరు ప్రదేశాల నుండి సేకరించిన నమూనాలలో సమాచారం వైవిధ్యం కారణంగా గణాంక విశ్లేషణ అవసరమని సిపిసిబి నివేదిక పేర్కొంది. సేకరించిన నమూనాలు నది విస్తీర్ణం అంతటా మొత్తం నది నీటి నాణ్యతను పూర్తిగా ప్రతిబింబించలేవని పేర్కొంది.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
మంగళవారం.11.03.2025

# అరణీయర్ ఆధునికీకరణ పనులు పూర్తి చేయాలి

## సంక్షేమ హాస్టళ్ళు ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి
## ఎస్సీలను అందలం ఎక్కించిన ఘనత సీఎం చంద్రన్న కే దక్కుతోంది
## ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



సత్యవేడు పలనాడు జ్యోతి సత్యవేడు నియజకవర్గంలోని అరణీయర్ తో పాటు కాళంగి ప్రాజెక్టులను ఆధునికీకరణ చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విజ్ఞప్తి చేశారు. సోమవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఏపీ అసెంబ్లీలో నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు ఆధునికీకరణ, ఎస్సీ సంక్షేమ హాస్టళ్ళు అభివృద్ధిపై మాట్లాడారు. తమ సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలంలో అరణీయర్ మధ్యతరహా ప్రాజెక్టు ఆధునికీకరణ పనులకు రూ. 33 కోట్లు నిధులను అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కోరిక మేరకు జైకా జపాన్ ఇండస్ట్రియల్ కో–ఆపరేటివ్ అసిస్టెన్స్ మంజూరు చేసిందన్నారు. అయితే ఈ పనులను దక్కించుకున్న గుత్తేదారు గత ఐదేళ్లలో కేవలం 17 శాతం పనులను మాత్రమే చేసి వదిలేసారని వాపోయారు. ఈ పనులను పునరుద్ధరించాలని, తద్వారా పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లోని సుమారు 10 వేలు ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందించడంతో పాటు ఈ ప్రాజెక్టును నమ్ముకొని జీవించే వేలాది మంది మత్స్య కార్మికులను ఆదుకోవాలని, నింద్ర, విజయాపురం మండలాల ప్రజలకు త్రాగునీరు కొరత తీర్చవచ్చని ఎమ్మెల్యే వివరించారు. అరణీయార్ ను గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే గా, మంత్రిగా ఉన్న సమయాల్లో పలుమార్లు సందర్శించారని, ఆయనకు ప్రాజెక్టుపై సంపూర్ణ అవగాహన ఉందని ఎమ్మెల్యే అన్నారు. కేవిబి పురం మండలంలోని కాళంగి ప్రాజెక్టు గేట్లన్నీ పూర్తిగా సిలుంపట్టి పాడైపోయిందని, వీటి ఆధునికీకరణ కోసం రూ. 44 కోట్ల తో ప్రతిపాదనలు పంపామని, వాటిని పరిశీలించి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఉబ్బల మడుగు ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే వరదయ్య పాలెం, బుచ్చి నాయుడు కండ్రిగ, సత్యవేడు మండలాలకు పైప్ లైన్ ద్వారా త్రాగునీరు అందించవచ్చని సభ దృష్టికి తెచ్చారు. సంక్షేమ హాస్టల్ లను సమగ్రంగా అభివృద్ధి చేయండి సత్యవేడు నియోజకవర్గంలోని సంక్షేమ హాస్టల్ లను సమగ్రంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అసెంబ్లీ లో గళమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తన నియోజకవర్గంలో సుమారు రూ. 15 లక్షలు వెచ్చించి సంక్షేమ హాస్టల్ లు మరమ్మత్తు పనులు చేపట్టామన్నారు. ఇంకా డైనింగ్ హాళ్ళు, గదులు, మరుగుదొడ్లు వంటి పనులు సమగ్రంగా చేపట్టి పేద విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీలను అందలం ఎక్కించిన ఘనత సీఎం చంద్రన్న కే దక్కుతోంది రాష్ట్రంలో పలువురు ఎస్సీ నేతలను అందలం ఎక్కించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కిందన్నారు. 1981 లో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పటి మంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ కులానికి చెందిన గుమ్మడి కుతూహలమ్మ, గోవింద స్వామి, రాజశేఖర్ లను జడ్పీ చైర్మన్ చేశారన్నారు. అలాగే జేఎంసి బాలయోగి ని పార్లమెంట్ స్పీకర్ గా, పట్నం సుబ్బయ్య, శివప్రసాద్ లను మంత్రిగా, ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్ గా, ఆమె కుమార్తె ను ప్రస్తుతం ఎమ్మెల్సీ గా చేస్తున్న ఘనత సీఎం చంద్రన్నకే దక్కిందన్నారు. ఇలా అప్పటి కరుడుకట్టిన కాంగ్రెస్ వాళ్ళను ఎదిరించి ఎస్సీ లను ఉన్నత స్థానాలకు అధీష్టించడంలో చంద్రన్న కీలక పాత్రను పోషించిన సంగతిని ఎమ్మెల్యే సభలో వివరించారు. 45 సంవత్సరాల తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇవన్నీ నేటి యువతకు తెలియాలనే ఉద్దేశ్యంతోనే వివరిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిమూలం స్పష్టం చేశారు.

# రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

## పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయం
## తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘాలదేవి



కొయ్యలగూడెం/ మార్చి 10.(పలనాడు జ్యోతి ప్రతినిధి) రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు అని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘల దేవి అన్నారు సోమవారం కొయ్యలగూడెం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఆమె రోగులకు వైద్యం అందడం లేదని పలువురు తన దృష్టికి తీసుకు వచ్చినట్లు ఆమె తెలిపారు కొయ్యలగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను జంగారెడ్డిగూడెం రి ఫర్ చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు తాను ఆసుపత్రిని సందర్శించానని మేఘల దేవి తెలిపారు ఆసుపత్రి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని కొరతను భర్తీ చేసేందుకు సంబంధిత అధికారులు మరియు ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ పోలవరం శాసనసభ్యులు చి ర్రీ బాలరాజు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ లతో మాట్లాడి తక్షణమే సిబ్బందిని పూర్తిస్థాయిలో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు 30 పడకల ఆసుపత్రి గా ఉన్న కొయ్యలగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని గత ప్రభుత్వ హయాంలో ఆరుపడకలుగా డి గ్రేడ్ చేసి పేద ప్రజలకు అందే వైద్యానికి అడ్డుకట్ట వేశారని త్వరలోనే 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేట్ చేసేందుకు తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో మాట్లాడి కృషి చేస్తానని త్వరలోనే కొయ్య లగూడెం ప్రభుత్వాసుపత్రి 30 పడకల ఆసుపత్రిగా రూపాంతరం చెందుతుందని ఆమె దీ మా వ్యక్తం చేశారు రోగుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు పూర్తిస్థాయిలో నాణ్యమైన వైద్యం అందించేందుకు అన్ని రకాల చ ర్యలు తీసుకుంటుంది అని ప్రస్తుతం అన్ని రకాల మందులు కొయ్యలగూడెం ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని ఆమె అన్నారు ఆసుపత్రిలోని సిబ్బంది పనితీరు తో పాటుగా రోగులను ఆసుపత్రి సిబ్బంది అందిస్తున్న సేవలను మేఘుల దేవి అడిగి తెలుసుకున్నారు..... ఈ కార్యక్రమంలో ఆమె వెంట కొత్త రమ జన జగ్గారావు తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రీయంబర్స్ మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన రూ.4,600 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలి



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: ఆచంట/ పెనుగొండ: మార్చి 10: వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో 12-03-2025 బుధవారం జరగబోయే యువత పోరు విద్యార్థులు నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై నిరసనగళంమాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఆచంట నియోజకవర్గం రాష్ట్ర మాజీ మంత్రి ఆచంట మాజీ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆదేశాలు మేరకు వారి కుమారుడు యువనాయకుడు చెరుకువాడ వెంకట నరసింహారావు అధ్యక్షతన తూర్పు పాలెం కార్యాలయంలో ఫీజు రీయంబర్స్ మెంట్, మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం, నిరుద్యోగ భృతి పలు సమస్యలపై తూర్పు పాలెం కార్యాలయంలో నిరసనగళం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. త్రైమాసికాలుగా ఫీజు రీయంబర్స్ మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన రూ. 4,600 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలి, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలు భృతి ఇవ్వాలి, కొత్త మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలి, పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచాలి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు నిరుద్యోగులతో కలిసి అన్ని కలెక్టర్ కార్యాలయాలకు వారి డిమాండ్లతో వినతి పత్రం అందజేయుట కార్యక్రమం గురించి పత్రికా ముఖంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు కర్రీ రామలింగేశ్వరరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి గుబ్బల వీరబ్రహ్మం, జిల్లా సెక్రెటరీ సుంకర నాగబాబు, పోడూరు మండలం జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు, పెనుమంట్ర మండలం జడ్పిటిసి శ్రీమతి కర్రీ గౌరీ సుభాషిని, పోడూరు మండలం ఎంపీపీ సబ్బితి సుమంగళి, పెనుమంట్ర మండలం ఎంపీపీ కర్రి వాసురెడ్డి, పెనుగొండ మండలం ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్లు, సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి నాయకులు, పాల్గొన్నారు

# పేదలకు స్థలాలు, గృహాలు ఇవ్వాలి



పాడేరు :పలనాడు జ్యోతి: పేదలకు ఇల్లు, నిర్మాణానికి స్థలం కేటాయించాలని సి.పి.ఎం జిల్లా కార్యదర్శి పి అప్పల నర్స డిమాండ్ చేశారు. పార్టీ ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా చింతల వీధి పంచాయితిలో సమస్యలపై స్థానిక ప్రజలతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస మాట్లాడుతూ, ఈనెల 8వ తేదీ నుండి 28 తేదీ వరకు గ్రామ పర్యటన నిర్వహించి ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి అర్జీలు సమర్పించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఇల్లు, స్థలం లేని పేదలకు ప్రభుత్వం తక్షణమే స్థలం కేటాయించాలని ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేయాలని కోరారు. పీఎం జన్మన్ స్కీం కింద ఇవి మంజూరు చేస్తున్న ఇళ్లకు యూనిట్ కాస్టు ఐదు లక్షల రూపాయలకు పెంచాలని ఇల్లు లేని ప్రతి పేదలకు ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్ లోకోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



కోవూరు (పలనాడు జ్యోతి) మార్చి 10 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి కావలి గ్రీష్మ నామినేషన్ దాఖలు ప్రక్రియలో మంత్రి నారా లోకేష్ తో కలిసి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. సోమవారం అసెంబ్లీలో నామినేషన్ ప్రక్రియ జరగగా ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పాల్గొని మద్దతు తెలియజేశారు. నామినేషన్ వేసిన కావలి గ్రీష్మకు ప్రశాంతిరెడ్డి అభినందనలు తెలియజేశారు.

# మహిళా దినోత్సవ కవితా పోటీల్లో విజేత డా.బాలచందర్



పలనాల జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: మార్చ్ 10: తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ఆద్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా గూగుల్ మీట్ ద్వారా జరిగిన అంతర్జాల కవి సమ్మేళనంలో పెనుగొండకు చెందిన ప్రముఖ కవి రచయిత గాయకుడు ఆస్కా చైర్మన్ డాక్టర్ బాలచందర్ పాల్గొని కవితాలాపన చేసి విజేతగా నిలిచారు సంస్థ ఇచ్చిన మన్నును పట్టే మిన్నును ముట్టే మహిళల్లారా జోహారు అంశానికి తంత్రం మంత్రం యంత్రం నడిపే కళత్రంలారా జోహారు అనే శీర్షికతో రచించిన గేయ కవిత వీక్షకులను అలరించింది సమీక్షకులు రూపకర్త కిలపర్తి దాలినాయుడు విశ్లేషిస్తూ గురజాడ రచనవలే మాత్రా ఛందస్సుతో బాలచందర్ రచన అత్యద్భుతంగా సాగిందని ఆయన రాసే ప్రతీ గేయం ఒక విశిష్టతను కలిగి ఉంటుందని ప్రశంసించారు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పక్కి రవిశేఖరసత్యనారాయణమూర్తి మోటూరి నారాయణరావు కార్యవర్గం బాలచందర్ ను విజేతగా ప్రకటించి ప్రశంసాపత్రంఅందజేసారు. ఈ మహిళాదినోత్సవాన్ని జడ్జిశ్రీమతిశ్రీపతికిఅంకితమిచ్చారన్నారు.. ఈ సందర్భంగా యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. కె రామచంద్రరాజు ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు బాలచందర్ కు అభినందనలు తెలియజేసినట్లు ఆయన విలేఖరులకు తెలిపారు

# పంట నమోదు : ఏవో డి కృష్ణయ్య




పలనాడు జ్యోతి న్యూస్ బెల్లంకొండ నాగిరెడ్డి పాలెం రైతు సేవా కేంద్రం లో రబీ 2024-25 పంట నమోదు రైతులు వివరాలను గ్రామ సభ పెట్టి చదివి వివరించడం జరిగింది మరియు జాబితాను రైతు సేవ కేంద్రంలో ప్రదర్శించటం చేయడం జరిగింది. ఈ లిస్ట్ లో రైతులు విరాలు పొరపాటున తప్పుగా నమోదైతే ఈ రెండు రోజులలో సరిచేసుకోవచ్చు అని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ అయ్యప్ప తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి నాగిరెడ్డిపాలెం ప్రజా ప్రతినిధులు వెన్న సీతరామి రెడ్డి మరియు చింతా రెడ్డి చిన్నారామిరెడ్డి, చావలి ఎరుకులయ్య, ఏమని వేలాద్రి, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి , బూతుకూరి శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రామ రైతులు హాజరయ్యారు..

# సావిత్రిబాయిపూలే వర్ధంతి

నరసాపురం (పశ్చిమ గోదావరి):పలనాడు జ్యోతి: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనమాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నరసాపురం పట్టణంలో భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 128 వ వర్ధంతి నిర్వహించారు. ముందుగా సావిత్రి బాయి పూలే కు ఘనానివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు జాతీయ బిసి సంక్షేమ సంఘం నరసాపురం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గా వాకా వరలక్ష్మి ని నియమించారు. ఈ కార్యక్రమం లో వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే అగ్రవర్ణ ఆధిపత్య కట్టుబాట్లు ను దిక్కరించి అట్టడుగు వర్గం బాలికలను విద్యావంతులు గా చెయ్యటంలో ఆవిడ చేసిన కృషి గురించి ఎనలేనిది అన్నారు.

# సివిల్ కోర్టుల్లో జ్యుడీషియల్ పరిధి సమీక్షించాలి..

## జూనియర్ సివిల్ కోర్టులో కేసుల పరిధి 10 లక్షలకు తగ్గించాలి
## పొరుగు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానంను ఏపీలోనూ అమలు చేయాలి
## ప్రజలకు సత్వరన్యాయం జరిగేలా చూడాలి
## అసెంబ్లీలో గళమెత్తిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి..



కావలి, పలనాడు జ్యోతి జూనియర్, సివిల్ కోర్టుల్లో కేసుల పరిధిని సమీక్షించాలని అసెంబ్లీలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలలో పాల్గొన్న ఎమ్మెల్యే న్యాయవ్యవస్థలో ఎదురవుతున్న పలు పలు ఇబ్బందులను సభ దృష్టికి తీసుకెళ్లారు. జూనియర్ సివిల్ కోర్టులో ప్రామిసరీ నోట్లు ఇతర డాక్యుమెంట్ లపై కేసులు రూ. 10 లక్షల వరకే తీసుకునేలా, రూ. 10 లక్షలకు పైగా వచ్చే కేసులు సీనియర్ సివిల్ కోర్టు పరిధిలోకి వెళ్లేలా చూడాలని కోరారు. ఈ విధానాన్ని పొరుగు రాష్ట్రాలు అవలంబిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ సివిల్ కోర్టులోలరూ. 20 లక్షల కేసులు వేస్తున్నందున,కేసులు ఎక్కువ అయ్యి సత్వర న్యాయం ఆలస్యం అవుతుందన్నారు.దీంతో ఈ కేసుల పరిష్కారానికి అసాంఘిక శక్తుల వద్దకు వెళుతున్నట్లు గుర్తు చేశారు. కావున జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో రూ. 10 లక్షలకే కేసుల పరిధి తగ్గించాలని అంతకు మించి ఎక్కువ వాల్యూ ఉంటే కేసులన్నీ సీనియర్ సివిల్ కోర్టులకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




కావలి, పలనాడు జ్యోతి: కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసం వద్ద ఉన్న క్యాంపు కార్యాలయం నందు జరిగిన మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తేదీ. 12.03.2025 బుధవారం నాడు ఉదయం 10 గంటలకు నెల్లూరు లోనీ విఆర్సి సెంటర్ వద్ద నుండి కలెక్టరేట్ వరకు జరుగు యువత పోరు కార్యక్రమంలో విద్యార్థులు, నిరుద్యోగులు,యువత మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే



తెనాలి( పల్నాడు జ్యోతి ) మార్చి10, సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు బండి ప్రభుదాస్, కొల్లిపర రెగ్యులర్ పాఠశాల, ఉర్దూ పాఠశాల, పిడపర్తి పాలెం (వెస్ట్) పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్స్ స్వీట్లు పంచారు. ప్రధానోపాధ్యాయులు పి మృత్యుంజయరావు మాట్లాడుతూ,భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయని శ్రీమతి సావిత్రిబాయి పూల సేవలను కొనియాడారు. పి రమేష్ బాబు, ఎస్కే కరిమున్, ఆర్ సుమని, ఎస్ఎంసి చైర్మన్ వై భవాని, ఐ ఈ ఆర్ టీ టీచర్లు, సురేష్, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ పీడీగా నాగమణి బాధ్యతల స్వీకరణ



అనంతపురం :పలనాడు జ్యోతి: అనంతపురం జిల్లా ఐసీడీఎస్ పీడీగా నాగమణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా మంత్రాలయం సీడీపీఓగా పని చేసిన ఆమె.. ఏపీడీగా పదోన్నతి లభించింది. అనంతపురం ఐసీడీఎస్ రెగ్యులర్ పీడీగా ప్రభుత్వం నియమించింది. దీంతో ఆమె సోమవారం బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించగా.. ఆమెకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఐసీడీఎస్ జిల్లా కార్యాలయంలోని తన ఛాంబర్ కు వచ్చారు. ఆమెను సీనియర్ అసిస్టెంట్లు ధనలక్ష్మి, బాబా నూరుద్దీన్, డీసీపీఓ మంజునాథ్, సోషల్ కౌన్సిలర్లు వెంకట్, రమాదేవి, డీవీసీ లీగల్ కౌన్సిలర్ నర్మద, డీఈఓ గీత పీడీని మర్యాద పూర్వకంగా కలిశారు.


RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
మంగళవారం.11.03.2025

# కరేడు రామకృష్ణాపురం స్మశాన స్థలంలో ఆక్రమణలను తొలగించి, హద్దులు చూపాలని తహసిల్దార్ ఆఫీస్ వద్ద సిపిఎం ధర్నా




ఉలవపాడు మార్చ్ 10 పలనాడు జ్యోతి ఉలవపాడు మండలంలోని కరేడు రామకృష్ణాపురం లో ఆక్రమణకు గురైన గిరిజనుల స్మశాన స్థలంలో ఆక్రమణలను తొలగించి, తక్షణమే హద్దులు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ఉలవపాడు తహసిల్దార్ ఆఫీస్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం తహసిల్దార్ లావణ్య కు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంనకు సిపిఎం ఉలవపాడు మండల నాయకురాలు పొన్నం రామలక్ష్మమ్మ అధ్యక్షత వహించింది. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి 17 వరకు ప్రజా చైతన్య యాత్రలు చేపట్టామని, ఈ సందర్భంగా మా యాత్ర దృష్టికి కరేడులో రామకృష్ణాపురం గిరిజనల స్మశాన స్థలం ఆక్రమణకు గురిఅయిందని అక్కడ గిరిజనులు తెలిపారని పేర్కొన్నారు. 1979లో కరేడులో రామకృష్ణాపురం గిరిజనుల కాలనీ ఏర్పడిందని తెలిపారు. ఆనాడే అప్పటిప్రభుత్వ అధికారులు 2.89 ఎకరాలస్మశాన స్థలాన్ని చూపారని తెలిపారు. అయితే క్రమక్రమంగా ఆ స్మశాన స్థలాన్ని కొద్ది మంది రైతులు ఆక్రమించారని, దాంట్లో జామాయిల్ సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై పలుమార్లు స్థానిక రెవెన్యూ అధికారులకి తెలిపిన ఆక్రమణలను ఆపలేకపోయారని పేర్కొన్నారు. ఇటీవల సచివాలయంలో అర్జీ ఇచ్చి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపామని ఈ సందర్భంగా తెలిపారు. స్పందన లేకపోవడంతో ఈరోజు ఉలవపాడు తహసీల్దార్ ఆఫీస్ వద్ద గిరిజనుల స్మశాన స్థలాన్ని ఆక్రమించిన రైతులపై చర్యలు తీసుకొని, ఆ స్థలాన్ని సర్వే చేయించి హద్దులు చూపించాలని ధర్నా చేస్తున్నామని, ఈ సందర్భంగా అధికారులను డిమాండ్ చేశారు. ఆక్రమణలు తొలగించి హద్దులు చూపించ నట్లైతే గిరిజనులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లావణ్య సర్వే అధికారులు పంపి సర్వే చేయించి హద్దులు చూపిస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో సిపిఎం ఉలవపాడు మండల నాయకులు మల్లవరపు అంకమ్మరావు, కత్తి వెంకటేశ్వర్లు,వీసం సుభాషిణి, మాణికల భాస్కర్, కత్తి జ్ఞానయ్య, కత్తి పెద్ద వెంకటేశ్వర్లు,రత్నకుమారి, ఎం.ఏసురాణి, పి కృష్ణవేణి, సిహెచ్ మహేశ్వరి, మాణికల ధన లక్ష్మమ్మ, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు

# శాంభవి సహిత స్వయంభూ లింగేశ్వర స్వామికి పూజలు



విడవలూరు( పలనాడు జ్యోతి ) ఫిబ్రవరి 17 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం అన్నా రెడ్డిపాలెం ఎలగాలమ్మ గుంట మధ్య ఉన్న శ్రీ శాంభవి సమేత స్వయంభూ లింగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించినారు స్వామికి తైలాభిషేకం పాలాభిషేకం పూల అలంకరణతో స్వామి వారికి అభిషేకములు మరియు కార్యక్రమం నిర్వహించడం జరిగింది పూల అలంకరణ అలంకరించడంలో భక్తులకు దర్శనం దర్శించుకుని వాళ్ళ మొక్కులు తీర్చుకున్నారు అనంతరం భక్తులకు అన్నదానం చేసినారు ఈ కార్యక్రమంలో పార్లపల్లి చెందిన ముదివర్తి అశోక్ - సుప్రజ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఉచిత కుట్టు మిషన్ తరగతుల కార్యాలయంలో మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




కొడవలూరు (పలనాడు జ్యోతి ) జాతీయ మహిళా దినోత్సవంని పురస్కరించుకొని మహిళలకు ఉచిత కుట్టు మిషన్ నేర్పించు కార్యాలయంలో వేమారెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమైన స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లోని భాగంగా ఇవాళ జిల్లా స్థాయిలోను మన కొడవలూరు సెంటర్లో సుమారు 600 కుట్టు మిషన్లు తో కుట్టు మెషీన్ ట్రైనింగ్ కార్యాలయంనీ నేను మరియు జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపింది.. సుమారు 600 కుట్టు మిషన్లతో ప్రారంభమైన ఈ కుట్టు మిషన్ ట్రైనింగ్ కార్యాలయం లో మహిళలకు స్వల్ప మరియు ఆర్థికంగా ముందుకు వెళ్లాలి అని ఉద్దేశంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయం మరియు నేను ఇక్కడ మహిళలు చెప్పేది ఒకటే ఈ యొక్క ట్రైనింగ్ కార్యాలయము సుమారు 9 నెలలు ఇలాగే కొనసాగుతుంది అక్కడికి వచ్చిన మహిళలందరూ కూడా కనీసం 80% అటెండెన్స్ ఉన్నవాళ్లకి కుట్టు మిషన్లో ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను కావున మహిళలు అందరూ తమ యొక్క రోజువారీ కార్యా కళా పాలన అన్ని మూసుకుని ఇక్కడకు వచ్చి ట్రైనింగ్ తీసుకొని ... ఒకరు కూడా కుట్టుమిషన్లను ఇలా వాడాలో తెలుసుకోగలరని కోరుతున్నాను అని తెలిపారు.. జిల్లా కలెక్టర్ ఆనంద్ గారు కూడాను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఒక మాటలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని చెబుతూ కార్యక్రమాన్ని ముగించారు.. ఈ యొక్క కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు... !

# వీరి చలపతిరావు తగిన ఆధారాలతో నీ గురించి అందరికీ తెలిసేలాగా చేస్తా



కొడవలూరు పలనాడు జ్యోతి మార్చి ఈరోజు జరిగినటువంటి పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన సమావేశంలో వీరి చలపతిరావు మర్యాదపూర్వకంగా నేను చేసిన తప్పు అటువంటి వ్యక్తికి మర్యాద ఇవ్వడం సరికాదు అని అన్నాడు.. వీరి చలపతిరావు జడ్పిటిసిగా ఉన్నప్పుడు కార్యాలయంలో దొంగలించిన వస్తువుల గురించి ఇంకా లెక్క తేల్చాల్సిన పని ఉంది వాటికి సరైన ఆధారాలతో ప్రజల ముందు తీసుకొచ్చే బాధ్యత నాది.. మా బంధువులలో నా యొక్క సొంత సమస్యలను బయట పెట్టడం సరికాదు కుటుంబం మనకు ప్రతి ఒక్కరికి సమస్యలు ఉంటాయి రాజకీయాలలోకి కుటుంబ సమస్యలు తీసుకురావడం సరికాదని తెలిపారు.!! మీ కుటుంబ సమస్యల గురించి రాజకీయాలలోకి తీసుకురావడం ఒక క్షణం కాదు అయినా తీసుకురాకపోవడానికి నా గుణం అడ్డుస్తుంది...! కానీ నీ నిజమ బుద్ధి ప్రజలందరికీ కొత్తగా తెలియవలసిన పనిలేదు ఉన్న నీ రాజుపాలెంలోని ఫామ్ హౌస్ లో జరిగినటువంటి రైడ్ లో గోడదూకి పారిపోయిన చరిత్ర నీది అటువంటివి ఎన్నో ఉన్నాయి ప్రజలకి తెలియనిది ఏమీ కాదు.! రాజకీయ సమస్యలు ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా ఉన్న కోటను ప్రభుత్వం కార్యకర్తల జోలికి రావద్దు నిన్ను అతి త్వరలోనే సరైన ఆధారాలతో నువ్వు చేసినటువంటి నీచపు మరియు దుర్మార్గపు కొండలను ప్రజల ముందు మరియు పత్రిక విలేకరుల ముందు పెడతాను... ! అతి త్వరలోనే జరగబోయే పరిణామానికి సిద్ధంగా ఉండు మీకు కుదిరితే వాటిని సంబోధిస్తూ సరిపడా ఆధారాలతో ముందుకు రా అంతేగాని వ్యక్తిగత కుటుంబ సమస్యలను రాజకీయాలలోకి తీసుకొని రావద్దు అలా తీసుకొని వచ్చేవాళ్ళని అసలు రాజకీయాలలో పనికిరారు అని ఆయన తెలిపారు.!

# ముల్లంగి గ్రామ మరియు పరిసర ప్రాంత ప్రజలకు గొప్ప శుభవార్త.

కొల్లిపర పలనాడు జ్యోతి విజయవాడ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో, మనమున్నంగి గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో, ఈ గురువారం అనగా 13-03-2025 నాడు, ప్రముఖ గుండె సంబంధిత వైద్యులు డాక్టర్ ప్రకాష్, ఎముకలు కీళ్లు వెన్ను నరముల శస్త్ర చికిత్స - కీళ్ల మార్పిడి స్పెషలిస్ట్ - డాక్టర్ నందం రామారావు - చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం ఎం శ్వేత, డాక్టర్ హెచ్. కైజర్ భాషా గార్లచే ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించబడును. ఈ క్యాంపు నందు,- గుండె దడ, ఆయాసం, ఛాతిలో నొప్పి, గుండె బరువు, హై బీపీ, షుగర్, చిన్నపిల్లల్లో - గర్భిణీ స్త్రీలలో గుండె సమస్యలు, ఊపితుల్లో అధిక రక్తపోటు, గుండెల్లో రంధ్రముల సమస్యలు, ఎముకలు, కీళ్లు, వెన్ను, నరములు, కీళ్ల, మార్పిడి వంటి సమస్యలు, చిన్నపిల్లలో తరచూ జరిగే విష జ్వరాలు, దగ్గు జలుబు, ఆయాసం, ఉబ్బసం పాటు చిన్నారులకు సంబంధించిన అన్ని రకాల అనారోగ్య సమస్యలకు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నందు చికిత్స అందించబడును అంతేకాక ఈసీజీ, 2d ఏకో, ఎముకలు బలహీనత గుర్తించేందుకు బోన్ మినరల్ డెన్సిటీ ఉండి పరీక్షలతో పాటు కన్సల్టేషన్ ఉచితంగా చూడబడును. కావున మున్నంగి గ్రామ మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మా మనవి.

# ఆది దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నెల్లూరు( పలనాడు జ్యోతి) మార్చి10 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు సిటీ ఎమ్మెల్యే మున్సిపల్ శాఖ మాత్యులు పొంగురు నారాయణ -రమ నెల్లూరు వేలాది మందికి ఉపాధి కల్పిస్తూ.... లక్షలాది మందిని వివేకవంతులను చేస్తూ... కోట్లాది రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ ... పూరి గుడిసె నుంచి పుడమితల్లి గర్వపడే వరకు.... అవినీతి,అక్రమాలు అంటనివ్వక చరిత్ర లో తనకంటూ ఓ పేజీ స్వయంగా రాసుకుంటూ.... పదిమంది మంచి కోరుతూ సగౌరవంగా అందరినీ ఆదరిస్తున్న ప్రజా నాయకులు ఆది దంపతులు మా సిటీ ఎమ్మెల్యే, మున్సిపల్ శాఖా మాత్యులు పొంగూరి నారాయణ శ్రీమతి రమాదేవిలి వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి సంపూర్ణ అయుష్షు తో ఆరోగ్యం, అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ. మీ కిషోర్ గునుకుల, విజయ లక్ష్మి గునుకుల. అభివృద్ధి ప్రదాత మమతల తల్లి మా పొంగూరు రమా నారాయణ

# పాఠశాల ఆయాలకు కనీస వేతనాలు ఇవ్వాలి



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: మార్చి 10: గత ఆరు సంవత్సరాలుగా పాఠశాల ఆయాలుగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెరుగుక అనేక ఇబ్బందులుపడుతున్నారని సిపిఎం పార్టీ పెనుగొండ మండల నాయకుడు మాదాసు నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పెనుగొండ తహసిల్దార్ ఆఫీస్ లో వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు రోజుకు నాలుగు సార్లు బాత్రూంలు శుభ్రం చేయాలని, కానీ ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని రకాల పనులు వారిచే టీచర్లు చేయిస్తున్నారని దుయ్యబట్టారు. కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2025 జనవరి , ఫిబ్రవరి నెలలకు వేతన బకాయిలు తక్షణం చెల్లించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులను ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాలలోఉంచుతున్నారని, వారికి పాఠశాల తాళాలు అప్పగిస్తూ పెంచిన పని భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండలంలోనిపలు పాఠశాల ఆయాలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి..





పలనాడుజ్యోతి చీరాల ఆర్సీ ఇంచార్జి: అర్హులైన పేదలకు ఇంటి స్థలం కేటాయించి ప్రభుత్వమే ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ అన్నారు. సోమవారం చీరాల మండల తహసీల్దారు కార్యాలయం వద్ద అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ దళిత బహుజన పార్టీ ఆద్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేసి తహసీల్దారు గోపి కృష్ణ కు వినతిపత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడచినప్పటికి నేటికీ అర్హులైన పేదలను ప్రభుత్వం గుర్తించలేదన్నారు. ఇళ్లు లేని అర్హులైన పేదలకు ప్రభుత్వమే స్థలం కేటాయించి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని,ప్రజల ఆదాయంలో మార్పు రాలేదు కానీ నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం పెరిగిపోయాయని అన్నారు. ప్రజలకు అధిక ధరలు తగ్గించి నిత్యావసర వస్తువులను ప్రభుత్వం అందజేయాలన్నారు ...సంపద సృష్టి మాటలలో కాదు ఆచరణలో చేపట్టాలని ప్రభుత్వం ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీద రవిచంద్ర కు అభినందనలు వెల్లువ



కావలి (పలనాడు జ్యోతి) మార్చి 10 ఈ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీద రవిచంద్ర పేరుని ఖరారు చేసిన సందర్భంగా, నేడు నామినేషన్ దాఖలు చేయుచున్న బీద రవిచంద్ర యాదవ్ ని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మరియు బుచ్చయ్య చౌదరి తెనాలి శ్రావణ్ కుమార్ పలువురు నెల్లూరు జిల్లా శాసనసభ్యులు, కురుగొండ రామకృష్ణ కాకర్ల సురేష్ కావ్య కృష్ణారెడ్డి పాశం సునీల్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు గారు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు దామచర్ల సత్య ఎరిక్సన్ బాబు రాష్ట్రస్థాయి నాయకులు గూటూరు మురళి కన్నబాబు డాక్టర్ జెడ్ శివప్రసాద్ మద్దిపట్ల సూర్య ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి : డాక్టర్, వ్యవసాయ అధికారి



ముద్దనూరు (కడప) :పలనాడు జ్యోతి: గర్భవతులు, బాలింతలు నాణ్యమైన ఆరోగ్యకరమైన పోషకాలు కలిగిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ఆహారాన్ని తీసుకోవాలని పిహెచ్ సి వైద్యులు నాగార్జున తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సోమవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి, ప్రకృతి వ్యవసాయ న్యాచురల్ ఫామింగ్ అసిస్టెంట్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ. ప్రకృతిలో లభించే సహజ సిద్ధమైన ఎరువులతో సాగు చేసి పండించిన ఉత్పత్తులు ఆరోగ్యానికి ఆరోగ్యకరం అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ప్రతి నెల 9న ఆసుపత్రి ప్రాంగణంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తమ సొంత పొలాల్లో సాగు చేసి పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను గర్భవతులు,బాలింతలు కొనుగోలు చేసేందుకు సాధారణ ధరలకే అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం గర్భవతులు, బాలింతలకు ప్రకృతి వ్యవసాయ కూరగాయలు, ఆకుకూరలు అందించారు. కార్యక్రమంలో ఎమ్.పి.హెచ్.ఈ.ఓ. శ్రీనివాసరెడ్డి, సూపర్ వైజర్ శోభా రాణి,ప్రకృతి వ్యవసాయ డివిజన్ మోడల్ మేకర్ నుజహత్, సిబ్బంది రామసుధ, ముని భూపాలుడు, శిక్షణా ఎన్ఎఫ్ఎ మేరి, వివిధ గ్రామాల ప్రకఅతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీద రవిచంద్రకు అభినందనలు తెలిపిన కావలి ఎమ్మెల్యే



కావలి( పలనాడు జ్యోతి) మార్చి 10 పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం శాసనసభ్యుల కోటానుంచి టిడిపి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన టిడిపి సీనియర్ నేత బీద రవిచంద్ర కి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం అభినందనలు తెలిపారు.

# బీద సోదరులు శాలువాలతో సత్కరించిన మాలేపాటి



కావలి పలనాడు జ్యోతి మార్చి 10 నెల్లూరు జిల్లా కావలి నియోజక వర్గం జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసనసభ్యుల కోటానుంచి టిడిపి తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన టిడిపి సీనియర్ నేత బీద రవిచంద్ర యాదవ్ ని మరియు రాజ్యసభ సభ్యులు డా,, బీద మస్తాన్ రావు యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు బీద సోదరులను సత్కరించడం జరిగింది

RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



## ఎమ్మెల్సీ కుడుపూడి జన్మదిన వేడుకలు



అమలాపురం పలనాడు జ్యోతి మార్చ్ 10 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దుర్గా మల్లేశ్వర స్వామి కార్పెంటర్ చేతివృత్తుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులుదేవాదుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు కి సంఘ సభ్యులుచే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, కార్పెంటర్ చేతి వృత్తుల సమస్యలపై వివరించారు, ఈ కార్యక్రమంలో గున్నేపల్లి భీమశంకరం, దాట్ల వెంకట సుబ్బరాజు, పితాని బేబీ రావు కొనుకు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పి -4 సర్వే వేగవంతం చేయండి : ఎంపిడిఓ బి కృష్ణ మోహన్



అల్లవరం 10.03.2025 పల్నాడు జ్యోతి న్యూస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన పి -4 సర్వే ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు సోమవారం ఉదయం నుండి ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ పలు గ్రామాల్లో పర్యటించి పి -4 సర్వే గురించి ప్రజలకు అవగాహన కల్పించి, సిబ్బందికి సర్వే పై సూచనలు ఇవ్వడం జరిగింది ఈ సర్వే లో మండలంలో 19560 కుటుంబాల వివరాలు నమోదు ఈ నెల 18 నాటికి పూర్తి చేయాల్సి ఉన్నందున సచివాలయం సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదేవిధంగా సెక్రటరీ లు వారికి అన్నివిధాలా సహకరించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, సిబ్బంది అర్జున్,శైలజ సుబ్రహ్మణ్యం , లోవ రాజు తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



ముమ్మిడివరం పలనాడు జ్యోతి మార్చి 10 :డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జేఏసీ అధ్యక్షులు సి హెచ్. వెంకన్నబాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా లోని మహిళా ఉద్యోగులు అందరు పాల్గొని వాళ్ళ హక్కులు కోసం నినాదాలు చేశారు,జేఏసీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా మహిళా ఉద్యోగులు అందరికి మహిళా దినోత్సవశుభాకాంక్షలు తెలిపారు! ఇవి సంబరాలు చేసుకునే పరిస్థితులు కాదని ప్రతి మహిళా తమ హక్కులు చైల్డ్ కేర్ లీవులు, మినిమం టైం స్కేల్, ప్రసుతి సెలవులు పెంపు, మెడికల్ లీవులు కొరకు పోరాడాలని రేపు విజయవాడ దీక్ష లో అందరు సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన దీక్షలో పాల్గొనాలని కోరారు, ఈ కార్యక్రమం లో జిల్లా జేఏసీ సభ్యులు .వెంకట రమణ, గంగాధర్, సుబ్బు, కిషోర్ సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణ పనులు



అనంతగిరి:పలనాడు జ్యోతి: ఇంటింటా చందాలు వేసుకొని రోడ్డు ఏర్పాటుకు గిరిజనులు నడుం బిగించారు. మండలంలోని మారుమూల కివర్ల పంచాయతీ పరిధి కొండ శిఖరు నక్కులమామిడి పివిటిజి గ్రామానికి కనీసం రోడ్డు సౌకర్యం లేదు. ఎలాగైనా రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలన్న తపనతో ముందుకు వచ్చిన 63 పివిటిజి కుటుంబాలు ఇంటింటికి ఐదు వేల రూపాయలు చొప్పున చందాలు వేసుకున్నారు. మూడు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామని గ్రామస్తులు వి.రాజు వి.ఈశ్వరరావు, కిల్లో. కామేశ్వరావు లు అన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి లిఖితపూర్వకంగా విన్నవించామన్నారు. అంతే కాకుండా జిల్లా కలెక్టర్, ఐటిడిఏ. పి ఓ, గిరిజన మంత్రులకు కలిసి విన్నవించామని, అయినప్పటికీ కూడా కనీసం తమ గోడు వినే నాదుడే కరువయ్యారన్నారు. దీంతో తమ గ్రామంలో ఇల్లు నిర్మించుకోలంటే సామాగ్రితో పాటు నిత్యావసర సరుకులు భుజం పైన మోసుకొని మూడు కిలోమీటర్లు ఎత్తైన కొండ కోనల నడుము నుండి తరలించవలసి వస్తుందని తెలిపారు. నాలుగు నెలల క్రితం విద్యుత్ స్తంభాలు కూడా మోయవలసి వచ్చిందన్నారు. గర్భిణీ, బాలింత అనారోగ్యాలకు గురైతే రోగులకు వైద్యం కోసం డోలీ సహాయంతో మెయిన్ రోడ్డు వరకు తరలిస్తున్నామన్నారు.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



కడప :పలనాడు జ్యోతి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. ఖాజీపేట నండిపాడుకు చెందిన లింగారెడ్డి రవనమ్మ ఎన్టీఆర్ వితంతు పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్తించారు. చింతకొమ్మదిన్నె మండలం అంగడి వీధికి చెందిన వి.ఆర్. శుభాషనమ్మ తన భర్త ఏపీఎస్ ఆర్టీసీ లో పని చేస్తూ 1999 సంవత్సరం మరణించారని, కారుణ్య నియామకం కింద పిల్లలకు ఉద్యోగం మంజూరు చేయాలని కోరారు. కాశీనాయన మండలం వారికుంట్ల గ్రామానికి చెందిన పి. నాగమ్మ సర్వే నెం. 140లో 0.40 సెంట్లు స్థలం కలదని, అందులో తన ఇంటి స్థలం కు సర్వే చేయించి హద్దులు చూపే వరకు పక్కవారు నిర్మాణం నిలుపుదల చేయించాలని అభ్యర్తించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, డీఆర్డీఏ, మెప్మా పిడిలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిత్తూరులో అంగన్వాడీల ధర్నా విజయవంతం




చిత్తూరు :పలనాడు జ్యోతి: అంగన్వాడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిన్నటి రోజున బయలుదేరిన అంగన్వాడీలను అరెస్టులు చేయడం నిర్బంధించడం విజయవాడకు వెళ్లకుండా చూడడం ప్రజాస్వామ్యాన్ని కుని చేయడం లాంటిదని సిఐటియు ,ఎఐటియుసి జిల్లా నాయకులు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంచివరం సురేంద్రన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు గత ఎన్నికల సందర్భంగా ఎన్నో హామీలను ఇచ్చారు. అంగన్వాడీలు ధర్నాలు చేసే సందర్భంలో మేం ప్రభుత్వంలోకి వస్తే జీతాలు పెంచుతామని , అంగన్వాడీలకు న్యాయం చేస్తామని గొప్పగా హామీలు ఇచ్చి, ఆ హామీలను అమలు చేయమని కోరుటకు చలో విజయవాడ కార్యక్రమం పెట్టుకుంటే ఎక్కడ వారిని అక్కడ అంగన్వాడీ నిర్బంధించడం అరెస్టులు చేయడం ఇది సబబా అని సురేంద్ర ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఓడ మల్లయ్య ఓడ మల్లయ్య అని చెప్పి, గెలిచిన తర్వాత పోరాబోడి మల్లయ్య అన్నట్టు ఉందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ఉసురు పోసుకోకుండా వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించుటకు ప్రయత్నం చేస్తారని అలా చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు బందు కార్యక్రమాలు జరిగే అవకాశం ఉందని అలాంటి పరిస్థితి తెచ్చుకోవద్దని చంద్రబాబు గారినీ హెచ్చరించారు. ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను కరివేపాకు లాగా వాడుకోవడం దురదఅష్టకరమన్నారు, కనీస వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఇలా అనేక రకాల సమస్యలను ప్రభుత్వం దఅష్టికి తీసుకునే వెళ్లడానికి చలో విజయవాడ కార్యక్రమం పెట్టుకుంటే అరెస్టులు చేసి ప్రజాస్వామ్యాన్ని నవ్వుల పాలు అయ్యేలాగా చేస్తున్నారని ఆయన విమర్శించారు. అంగన్వాడి యూనియన్ సిఐటియు నాయకురాలు ఓహెచ్ సుజిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి అంగన్వాడి వారి సమస్యలను పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ గౌరవాధ్యక్షులు వి గంగరాజు ఏఐటీయూసీ జిల్లా నాయకులు నాగరాజన్, రమాదేవి, దాసరి చంద్ర, మనీ, అనిత , జయంతి తదితరులు పాల్గొన్నారు.

## యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ




రైల్వేకోడూరు (అన్నమయ్య) :పలనాడు జ్యోతి: వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు యువత పోరుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టుకే పోరాటాలతో పుట్టిన పార్టీగా పేరొందడంతో ఈనెల 12వ తేదీన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఉదయం 7 గంటలకు జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి,అనంతరం యువకులు మహిళలు, విద్యార్థులు అందరూ కలిసి రాయచోటి కలెక్టర్ కార్యాలయం నందు జరగబోయే యువత పోరు కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా యూత్ వింగ్ అధ్యక్షడు శివారెడ్డి,రైల్వే బోర్డ్ మెంబెర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి,జిల్లా కో ఆప్షన్ సభ్యులు అన్వర్ బాషా, జడ్పీటీసీ రత్నమ్మ,సర్పంచ్ ఉమా మహేశ్వర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి,శివయ్య,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, మందల నాగేంద్ర,నందా బాల,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సుబ్బరామరాజు,కౌరెడ్డి సిద్దయ్య,ఆర్యవైశ్య సంగమ్ అధ్యక్షుడు గుణిశెట్టి రమేష్,సర్పంచులు చెంగల్ రెడ్డి, శైలజ,ఎంపీటీసీ లత,మాజీ ఉపసర్పంచ్ సిద్దయ్య,అబ్దుల్ సలాం, కోప్పల శంకరయ్య,సిద్దయ్య, కరీముల్లా,కన్నా వైఎస్సార్సీపి మహిళ నాయకులు పాల్గొన్నారు.

# మీ సేవలు మరువలేం

### స్వ గ్రామంకు నా వంతు సాయం అంటూ ఐరా ఫౌండేషన్ అధినేత కసుకుర్తి అరుణశ్రీ







పలనాడు జ్యోతి – పొన్నూరు: ప్రతి మనిషి ఏదో ఒక వృత్తిని చేపట్టి జీవనం కొనసాగించడం జరుగుతుంది ఆ వృత్తే లేనప్పుడు ఎదుటి వారిపై ఆధారపడాల్సి వస్తుంది అదే ఒక సంఘటన గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని ఆరమండ గ్రామంలో జరిగింది ఓ సాధారణ వ్యక్తి తన బతుకు తెరువు కోసం ఓ సాధారణ బట్టి కొట్టు పెట్టుకునేందుకు ఎదురుచూస్తూ ఉండగా తన ఊరు గ్రామస్తులు ఐరా ఫౌండేషన్ అధినేత కసుకుర్తి అరుణశ్రీ కి తెలియపరచగా ఆమె వెంటనే స్పందించి ఆ ఊర్లో తనవంతు సాయంగా చిన్న షాపును ఏర్పాటు చేయటం జరిగింది.ఆ షాపు ఓపెనింగ్ రోజు ఆ ఊరి గ్రామస్తులు అంతా ఐరా ఫౌండేషన్ అధినేత కసుకుర్తి అరుణశ్రీకి అభినందనలు తెలియజేశారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ గ్లకోమా అవగాహనా వారోత్సవాలు



తిరుపతి :పలనాడు జ్యోతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కంటి వైద్య విభాగం ఆధ్వర్యంలో జరిగే ప్రపంచ గ్లకోమా అవగాహనా వారోత్సవాలు (మార్చి 9వ నుండి 15 తేదీ వరకు) లో భాగంగా స్విమ్స్ ఎన్.ట్.ఆర్ సర్కిల్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ మ్యారథాన్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్.వి. కుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్లకోమా అంటే నీటి కాసుల అని అర్థం. ఇది కంటి వెనుక భాగంలో ఉన్న ఆప్టిక్ నాడిని దెబ్బతీనే కంటి వ్యాధి, దీని వల్ల దృష్టి కోల్పోవడం, శాశ్వత అంధత్వం వంటివి ఏర్పడుతాయని పేర్కొన్నారు. గ్లకోమా వచ్చిన వారికి కంటిలోని ఒత్తిడి పెరుగుతుందని, దఅష్టిలోపం ఏర్పడుతుందని, అలాగే కంటి మూలంలోని పక్కకు మరియు బయట వస్తువులను గుర్తించడంలో ఇబ్బంది ఏర్పడుతుందని, ఇటువంటి లక్షణాలు కలిగినవారు వైద్యులను సంప్రదించి లేజర్ చికిత్స ట్రాబెక్యూలెక్టమీ, మైక్రోఇ న్యాసివ్ గ్లాకోమా సర్జర్ ద్వారా పూర్తిగా నయం చేసుకోవచ్చునని అలాగే 50సంపప ఉన్న ప్రతి ఒక్కరు గ్లకోమా పరీక్షలు చేసుకోవడం మంచిదని తెలియజేశారు. ఈ ర్యాలి స్విమ్స్ ఎన్.టి.ఆర్. సర్కిల్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు గ్లకోమాను అరికట్టండి కంటి చూపును కాపాడుకోండి. గ్లకోమా వలన మీ జీవితాన్ని చీకటి మయం చేసుకోకండి, మీ కంటి చూపును హరించకముందో గ్లకోమాను అరికట్టండి. ఈ సంవత్సరం థీమ్ ఉంటింగ్ ఫర్ ఏ గ్లాకోమా ఫ్రీ వరల్డ్ అనే నినాదాలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, ఆర్.ఎం.ఓ. డా కోటిరెడ్డి, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ నాగరాజు, అప్తమాలజీ విభాగాధిపతి డాక్టర్ ప్రభంజన్ కుమార్, జిల్లా వైద్యధికారి డాక్టర్ బాలక్రిష్ణనాయక్, స్విమ్స్ వైద్యులు డాక్టర్ శ్రీహరి, డాక్టర్ సింధూర, డాక్టర్ విద్య, డాక్టర్ వినీత, డాక్టర్ సాయిశిల్ప మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు స్టేషనరీ పంపిణి



తిరుపతి:పలనాడు జ్యోతి: 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో చంద్రగిరి నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవాలనే మంచి సంకల్పంతో డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల వార్షిక పరక్షలకు అవసరమైన స్టేషనరీని ఉచితంగా అందచేస్తున్నట్లు ఆ ట్రస్ట్ చైర్మన్ డా.సి.దివాకర్ రెడ్డి తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం, తిరుచానూరు పంచాయతీలోని జడ్పీ హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైటింగ్ ప్యాడ్లు, బుక్ లు, పెన్నులు, పెన్సిల్లు, అరేజర్లు, షార్ప్ నర్లు ఉచితంగా అందచేశారు. మార్చి 17 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడంతో పాటుగా వారిని మరింత ప్రోత్సహించడం కోసం స్టేషనరీ అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సి.దివాకర్ రెడ్డి, విచ్చేసి, విద్యార్థులకు స్టేషనరీ అందచేసి, బెస్ట్ ఆఫ్ లక్ తెలియచేశారు. ఈ సందర్భంగా డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ %౯% నేటి విద్యార్థులే, రేపటి ఉత్తమ పౌరులని, భవిష్యత్తు నిర్ణేతలని గుర్తు చేశారు. వారి భవిషత్తును నిర్దేశించేవి పరీక్షలేనని, ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు వ్రాసి, ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. గతకొద్దీ సంవత్సరాలుగా సామాజిక కార్యక్రమాలను చేపడుతున్న తమ ట్రస్ట్, విద్యార్థులను ప్రోత్సహించి, 100 శాతం ఉత్తీర్ణత సాదించడం కోసం ఈ బఅహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మధుశేఖర్, కిశోర్ రెడ్డి, హరేరాం రెడ్డి, మునిరత్నం రెడ్డి, వాసు, బిరుదాల భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ఆధ్వర్యంలో ధర్నా



రైల్వేకోడూరు (అన్నమయ్య) :పలనాడు జ్యోతి: రైల్వే కోడూరులో తాసిల్దారు కార్యాలయం వద్ద సోమవారం ఉదయం అంగన్వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని విజయవాడలో జరిగే శాంతియుత ధర్నాకు బయలుదేరిన అంగన్వాడీలను అక్రమ అరెస్టులను ఖండిస్తూ, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి, పి. జాన్ ప్రసాద్, కోడూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు, ఎం.శ్రీరమాదేవి సమస్యల పై తాసిల్దారు మహబూబ్ చాంద్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకుమారి, శిరీష లీలావతి, ఈశ్వరమ్మ, వెన్నెల, మణెమ్మ ,వాణి ,మైథిలి, రెడ్డమ్మ, గాయత్రి, అంగన్వాడి టీచర్లు , ఆయాలు, మినీ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా... తెలుగు దినపత్రిక
RNI. No. APTEL/2023/86199
మంగళవారం.11.03.2025

# టీడీపీ నాయకులే అసలైన నేర చరిత్ర కలిగినవారంటూ వైఎస్ఆర్‌సిపి నాయకుడు పులి సాగర్ ఆరోపణ



రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి:, టిడిపి నాయకులు అసలైన నేర చరిత్ర కలిగినవారని వైఎస్ఆర్‌సిపి నాయకుడు పులి సాగర్ అన్నారు. శుక్రవారం రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సాగర్ మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ లో కీలక పాత్ర పోషించే 45-46 డివిజన్లలోని నాయకులందరూ నేర చరిత్ర కలిగినవారే" అని ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఆయన , "టిడిపి, నేరాలు, అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనే వారికి ప్రోత్సాహం ఇస్తుంది, వైఎస్ఆర్‌సిపిపై బురద జల్లాలని ప్రయత్నిస్తున్నది దారుణంగా ఉంది" అని అన్నారు. పులి సాగర్ కూటమి ప్రభుత్వం గురించి కూడా తీవ్ర విమర్శలు చేశారు. ఆయన మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ప్రాణాలకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడింది" అని అన్నారు. ఈ సందర్భంగా గోరక్షణ పేటలో జరిగిన ఓ ప్రమాదాన్ని సూచిస్తూ, "ఒక యువకుడు సరైన సూచికలు పెట్టకపోవడంతో రోడ్డు నిర్మాణం వద్ద ప్రమాదం చోటు చేసుకుని మృతి చెందాడు" అని తెలిపారు. అంతేకాకుండా, గోదావరి నదిలో పడవ ప్రమాదం జరిగిన సంగతి గురించి కూడా చెప్పారు. "ఇందులో ఇద్దరు మృతిచెందారు, దీనికి కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం" అని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో టీడీపీ నాయకులను విమర్శిస్తూ, "టీడీపీ నాయకులు ఆదిరెడ్డి భజన బృందంగా పనిచేస్తున్నారు" అని పులి సాగర్ అన్నారు

# నారాయణ టౌన్ అబాకస్, కహానియా-కా-కర్వాన్ పోటీలు



రాజమహేంద్రవరం:-పలనాడు జ్యోతి:ఆర్యాపురం నారాయణ ఇ-టెక్నో ఆంగ్ల మాధ్యమిక పాఠశాలలో ఎ.జి.యమ్. ఎస్.కె అలిషా అధ్యక్షతన కహానియా- కా-కర్వాన్, అబాకస్ పోటీలను అద్భుతంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డి.ఎస్.పి సి.హెచ్ వసంత కుమారి,ఎం. విజయలక్ష్మి (జె.జె.బి),ఎన్విరాన్మెంట్, ఎస్. డబ్ల్యూ. ఎమ్. ఎక్స్పర్ట్ ఎ.పి అర్బన్ రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ సయ్యద్ సిద్దికా, టబాజమ్, ఇ-కిడ్జ డిపార్ట్మెంట్ ఆర్ అండ్ డి హెడ్ సుస్మిత రాజ్, ఈ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ వినూత్నమైన కార్యక్రమాలను రూపొందించడంలో పేరెన్నిక గన్న సంస్థలు నారాయణ విద్యాసంస్థలని, విద్యార్థులకు చిన్న వయసు నుంచే ఆశ్చర్యకరమైన కథలను సునాయాసంగా చెప్పడం, అబాకస్ ను ఉపయోగించి గణన యంత్రంతో సమానంగా గణన చేయడం అభినందించవలసిన విషయమన్నారు. క్లస్టర్ ప్రిన్సిపల్ నీరజ, ప్రిన్సిపల్స్, కో-ఆర్డినేటుర్లు, ఏ.ఓ లు అకడమిక్ డీన్లు, స్మార్ట్ స్కిల్స్ సిబ్బంది,ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్, మెడల్, సర్టిఫికెట్స్ తో ఘనంగా సత్కరించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు ఓపెన్ హౌస్

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, పాఠశాల విద్యార్థినులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం





రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు ఓపెన్ హౌస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, పాఠశాల విద్యార్థినులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం స్థానిక ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్‌లో, అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అవగాహన కార్యక్రమం: ఓపెన్ హౌస్‌లో భాగంగా, విద్యార్థినులకు మహిళా చట్టాలపై, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు. అడిషనల్ ఎస్పీ అల్లూరి వెంకట సుబ్బరాజు విద్యార్థినులతో మాట్లాడుతూ, మహిళలు తమ హక్కుల గురించి తెలుసుకోవాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్య అంశాలు: మహిళా చట్టాలపై అవగాహన సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ విద్యార్థినులకు సూచనలు, సలహాలు మహిళలు తమ హక్కుల గురించి తెలుసుకోవాలని సూచన ఏదైనా సమస్య వస్తే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని ప్రోత్సాహం ఈ కార్యక్రమానికి విద్యార్థినుల నుంచి మంచి స్పందన లభించింది. మహిళా చట్టాలపై, తమ సమస్యలపై పోలీసులు అవగాహన కల్పించడం పట్ల విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు.

# రాజమండ్రి బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్‌గా దండంగి అజయ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక






రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి: ఖ్యాతిగాంచిన రాజమండ్రి బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టుకు వైస్ కెప్టెన్‌గా దండంగి అజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజమండ్రి బార్ అసోసియేషన్ ప్రాంగణంలో ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తవ్వల వీరేంద్రనాథ్, కార్యదర్శి పెళ్లూరి రమేష్, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి కాశీ శ్రీనివాసరావు, బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పళ్ళ సుబ్బారావు తదితరులు అజయ్ కుమార్‌ను అభినందించారు. సందర్భంగా అధ్యక్షుడు తవ్వల వీరేంద్రనాథ్ మాట్లాడుతూ, "అజయ్ కుమార్ క్రీడా నైపుణ్యం, నాయకత్వ లక్షణాలను గుర్తించి ఈ పదవిని అప్పగించాం. ఆయన జట్టును విజయపథంలో నడిపిస్తారని నమ్మకం ఉంది" అన్నారు. కార్యదర్శి పెళ్లూరి రమేష్ మాట్లాడుతూ, "బార్ అసోసియేషన్ క్రీడాభివృద్ధికి ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుంది. అజయ్ కుమార్ రాకతో జట్టు మరింత బలోపేతం అవుతుంది" అని పేర్కొన్నారు. క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి కాశీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, "అజయ్ కుమార్ క్రీడా స్ఫూర్తి అందరికీ ఆదర్శం. ఆయన జట్టులోని యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేస్తారు" అని అన్నారు. బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ, "అజయ్ కుమార్ నిబద్ధత, అంకితభావం జట్టుకు ఎంతో ఉపయోగపడతాయి. ఆయన నాయకత్వంలో జట్టు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. వైస్ కెప్టెన్‌గా ఎన్నికైన దండంగి అజయ్ కుమార్ మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన బార్ అసోసియేషన్ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. జట్టును విజయపథంలో నడిపించడానికి నా శాయశక్తులా కృషి చేస్తాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్‌కు చెందిన పలువురు న్యాయవాదులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా రాజమండ్రిలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు.....







రాజమహేంద్రవరం:పలనాడు జ్యోతి: మహిళా దినోత్సవం సందర్భంగా, రాజమండ్రి సిఐడి అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ ఆధ్వర్యంలో మహిళా సమస్యలపై సైబర్ అవగాహన సదస్సు నిర్వహించబడింది. మొబైల్ ఫోన్లు మరియు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సైబర్ నేరాలకు ప్రధాన సాధనాలని ఆమె హెచ్చరించారు. రాజమండ్రిలో ఎస్ కే వి టి ప్రభుత్వ కళాశాల మహిళా సాధికారత విభాగం మరియు సిఐడి సైబర్ క్రైమ్ సహకారంతో "బీ అవేర్, బీ సెక్యూర్" పేరుతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2024 సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ మాట్లాడుతూ, డిజిటల్ ప్రపంచంలోని చీకటి కోణాలను నివారించడానికి విలువైన చిట్కాలను అందించారు. లింగ సున్నితత్వంపై ఆమె చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకుని, మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రమణ మూర్తి మాట్లాడుతూ,ఆన్‌లైన్‌గోప్యత,భద్రతా చర్యలు,సైబర్ నేరాలనుగుర్తించడం, నివారించడం మరియు చట్టపరమైన చిక్కులు వంటి అంశాలపై ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు సిఐడి ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుత సైబర్ నేరాల పరిస్థితుల గురించి వివరించారు. సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కేస్ స్టడీలను అందించారు సిఐడి ఇన్స్పెక్టర ఏ ఎల్ ఎస్ రవి కుమార్ మాట్లాడుతూ, మహిళలపై నేరాలు, లైంగిక వేధింపులు మరియు గృహ హింస గురించి సమగ్రంగా చర్చించారు. సమాజం స్త్రీలను గౌరవించాలని మరియు వారి పట్ల సరైన ప్రవర్తన కలిగి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి మరియు సబ్-ఇన్స్పెక్టర్ డీజే విష్ణువర్ధన్ మాట్లాడుతూ, తన విద్యార్థి జీవితంలోని అనుభవాలను పంచుకుంటూ విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమం లో సిఐడి ఇన్స్పెక్టర్లు, కె. కృపానందం, యం. రమేష్ బాబు, జె జె రత్న ప్రసాద్, సిఐడిఅడ్మిన్ ఎండి గౌస్ మొహిద్దిన్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ మరియు అకడమిక్ కోఆర్డినేటర్ జి. శరత్ బాబు ప్రారంభోపన్యాసం చేశారు ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ వై.స్వర్ణ మరియు ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ జి. కోటమ్మ మరియు ఇతర సెల్ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజారోగ్య భద్రతకు కేంద్రం పెద్దపీట - 25,000 కొత్త జన ఔషధి కేంద్రాలు





రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి: ప్రజారోగ్య భద్రతకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగా తక్కువ ధరకే నాణ్యమైన మందులు అందించే జన ఔషధి కేంద్రాలను పెంచడంపై కేంద్రం పెద్దపీట వేస్తున్నట్లు బిజెపి ఎంపీ, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.శుక్రవారం హుకుంపేటలో జన ఔషధి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ, "ప్రస్తుతం దేశవ్యాప్తంగా 15,000 జన ఔషధి కేంద్రాలు ఉన్నా, రానున్న రెండేళ్లలో మరో 25,000 కొత్త కేంద్రాలను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది" అని తెలిపారు. ఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోది అధ్యక్షతన ప్రారంభించారు. ప్రధమంగా 2008లో ప్రారంభమైన ఈ కార్యక్రమం, దేశంలోని ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన మందులను అందించడానికి ఉద్దేశించబడింది. ఈ పథకం ప్రకారం, ప్రధానంగా 50% నుండి 80% వరకు తక్కువ ధరలకు మందులు లభిస్తాయి ఈ కేంద్రాల్లో 2,034 రకాల మందులు మరియు ఆపరేషన్లకు సంబంధించిన 300 పరికరాలు లభ్యమవుతాయని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. జన ఔషధి కేంద్రాలలో విక్రయించే మందులు కూడా ఉత్పత్తి విషయంలో బయట షాపుల్లో విక్రయించే మందులకన్నా ఎటువంటి తేడా లేకుండా పనిచేస్తాయని ఆమె స్పష్టం చేశారు.వైద్యానికి అయ్యే అధిక ఖర్చులతో ప్రజలు పేదరికంలో కూరుకుపోతున్నారు. ఈ సమస్యలను గమనించిన మోదీ ప్రభుత్వం ప్రజారోగ్య భద్రతను పెద్దపీట వేస్తోంది" అని ఎంపీ పురందేశ్వరి చెప్పారు.తూర్పు గోదావరి జిల్లాలో 15 జన ఔషధి కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. నగరంలో 7 జన ఔషధి కేంద్రాలు పనిచేస్తున్నాయని,

ఇందులోని మందులు ప్రజలకు సమర్థవంతమైన సేవలను అందిస్తున్నాయని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డా. వెంకటేశ్వరరావు, జిల్లా డ్రగ్ కంట్రోల్ ఎడి నాగమణి, జిల్లా బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, నర్శిపల్లి హారిక, తెలుగుదేశం నాయకులు మత్సేటి శివ సత్యప్రసాద్, మార్ని వాసుదేవ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల వెంకట్రావు కూటమి నాయకులు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అనుశ్రీకి అవకాశం. ఉన్నట్టా? లేనట్టా?



రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి:, జనసేన, బీజేపీ పార్టీల మధ్య పోటీ పెరిగింది.ప్రస్తుత పరిస్థితుల్లో, జనసేన అభ్యర్థిగా అనుశ్రీ సత్యనారాయణ పేరు ముందు ఉంటుంది. అనుశ్రీ, జాతీయ పార్టీలు మరియు కుటుంబ సంబంధాలతో సన్నిహితంగా ఉండడం వల్ల అనుశ్రీ కి మంచి అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజమహేంద్రవరం మేయర్ పోటీ లో, జాతీయ పార్టీల పన్నెండేళ్ళ తర్వాత పోటీకి సిద్ధంగా ఉన్న అనుశ్రీ సత్యనారాయణకే ఎక్కువ మద్దతు ఉన్నట్లు తెలుస్తోంది. జనసేన లోని వర్గీయులు మరియు మద్దతుదారులు ఈమధ్య ఆమెకు జోరుగా మద్దతిచ్చారు. అయితే, ఈ పోటీలో బార్లపూడి క్రాంతి కూడా ఒక ప్రత్యర్థిగా మోయబడతారు. ఆమె వైసీపీ మాజీ నేత ముద్రగడ పద్మనాభం కుమార్తెగా మంచి గుర్తింపు కలిగి ఉన్నప్పటికీ, ఆమె జనసేనకు చేరిన తర్వాత ఈ పోటీలో విజయ సాధించటం కష్టమని అభిప్రాయపడుతున్నారు.

టిడిపి అభ్యర్థిగా గన్ని కృష్ణ, యర్రా వేణుగోపాలరాయుడు కూడా పోటీలో ఉన్నారు. అయితే, ఈ పరిస్థితుల్లో అనుశ్రీ సత్యనారాయణ విజయాన్ని సాధించడం ఖాయం అనిపిస్తుంది. కూటమి పొత్తు, అధిష్టాన నిర్ణయాలు, గట్టి మద్దతు వంటి అంశాలు ఆమె విజయం సాధించేందుకు మలుపు తీసే అవకాశం కల్పిస్తున్నాయి. భవిష్యత్తులో అనుశ్రీకు న్యాయం జరుగుతుందా లేదా అన్యాయం జరుగుతుందా అన్నది వేచి చూడాల్సిన విషయం. ఉంటుందా లేదు చూడాల్సిందే

# మహిళా దినోత్సవంపై అవగాహనా కార్యక్రమాలు



కొత్తపేట: పలనాడు జ్యోతి:విద్యార్థి దశ నుండి ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని కొత్తపేట ఎస్ఐ జి.సురేందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఐ పిలుపుమేరకు మహిళలకు ఆత్మరక్షణకై అవగాహన కార్యక్రమం స్థానిక భాష్యం స్కూల్ నందు జరిగినది. కార్యక్రమంలో ఆయన పాల్గొని పాల్గొన్నారు. విద్యార్థినులు చిన్నతనం నుండి విద్య తో పాటు ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని అన్నారు.ముఖ్యంగా మహిళలు మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిలో శిక్షణ తీసుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా భాష్యం స్కూల్ లో మార్షల్ హార్స్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు వారి ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ యం. లోకేశ్వరరావు, చాంప్స్ ప్రిన్సిపల్ ఎన్.రమాజ్యోతి, కోచ్ జి. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు కొత్తపేట పంచాయతీ కార్యాలయం వద్ద ఎంఎల్ఏ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుగును నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు.

# పశువులకు గాలికుంటువ్యాధి నివారణకు చర్యలు

ఆలమూరు : పలనాడు జ్యోతి: పాడి రైతులు పశువులకు అందించే గాలికుంటువ్యాధి నివారణ చర్యలలో భాగంగా టీకాలు వేయించే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుమ్మిలేరు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సుభాష్, టిడిపి సీనియర్ నేత చంద్రు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మోదుకూరులో శుక్రవారం పశు సంవర్ధశాఖ ఏడి ఎల్.అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు.

# సంపాదకీయం

## నీరు, నీరు!

'నీటి పేరు వింటేనే జలజలలాడిపోతాం, నీటితనంతో ప్రాణిలం, నిత్య జీవన తేజో విరాజితుల మౌతాం' అంటారు కవి ఎన్.గోపిగారు. నీటితోనే కదా జీవకోటి సజీవంగా కొనసాగుతున్నది. నీరు ప్రాణాధారం. స్వచ్ఛమైన నీటి కోసం, ఈ భూ ప్రపంచం మీది జనం ఎన్ని కన్నీళ్లు విడుస్తున్నారో కదా! నీరే మన తొంబై శాతం ఆరోగ్యాన్ని శాసించేది. నీరు కలుషితమైతే వ్యాధుల వెతలెన్నో మూగుతాయి. ఇంత ముఖ్యమైన, ప్రధానమైన విషయంపట్ల, అవసరంపట్ల మనం చూపిస్తున్న శ్రద్ధ మాత్రం వరుసలో చివరిది. ఈ భూమిపై ఉన్న మొత్తం నీటిలో 97శాతం సముద్రపు నీరే. మరో రెండు శాతం మంచు రూపంలోని నీరు. మిగిలిన ఒక్క శాతం కన్నా తక్కువగా ఉన్న మంచినీరు జీవ కోటికి పనికివొచ్చే నీరు. ఇట్లాంటి నీటిని ఎంత జాగ్రత్తగా వాడాలి. ఎంత స్వచ్ఛంగా చూసుకోవాలి! నీటిని నీటిలానే ఉంచుతున్నామా! ప్రకృతి సిద్ధమైన నీరును కాపాడుకొనే ఆలోచన మనకేమయినా ఉందా! లేదు గాక లేదు. కొంతకాలమయ్యాక చివరికి రేషను మాదిరిగా నీటిని కొలతలేసి పంచాల్సిన పరిస్థితి వస్తదేమో! ఇప్పటికే ప్రపంచంలో 31శాతం ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. 2030 నాటికి మన భారతదేశంలో 40శాతం ప్రజలు తాగునీటి కొరతతో, నీరు అందుబాటులో లేక జీవిస్తారని అంచనా వేస్తున్నారు. అందుకే ఈ నీటి వ్యాపారంలోకి బహుళజాతి సంస్థలు అడుగుపెట్టేసాయి. వేల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నాయి. ప్రజలందరికి రక్షిత మంచినీటిని అందించాల్సిన ప్రభుత్వాలు చేతులెత్తేస్తున్నాయి.

అదొక అంతర్జాతీయ సమస్య. అదలా ఉంచితే, మన దేశంలో ప్రాణాధారమైన నీరు అందిస్తున్న నదులు, చెరువులు, సెలయేరులు ఎంతో కలుషితమైపోతున్నాయి. ప్రకృతిని మన అవసరాలకు వాడుకోవాల్సిందే, కానీ పరిశుభ్రంగా ఉంచడం బాధ్యత. తీసుకున్నంత ఇవ్వాలి. ఇచ్చినంత తీసుకోవాలి. అంతేకాని అరాచకంగా వాడితే అనర్థమే మిగులుతుంది. పారే నదుల నీటిలోనూ ప్లాస్టిక్ మొదలైన కాలుష్యాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మన దేశంలో నదులను పవిత్రంగా భావిస్తాము. నదిలో మునిగి పుణ్యస్నాన మాచరిస్తే పవిత్రులమైపోతామనే విశ్వాసాలు మెండు. కానీ మల మూత్రాలతో, మట్టితో, బూడిదతో, శవాలతో, బాటిళ్లతో, పాన్‌పరాకులతో, ప్యాకెట్లతో, మురికితో నింపిపోతాము. గంగా నది అంటే గొప్ప గౌరవం మనకు. కాలుష్య గంగగా మారిందెందుకు? ప్రక్షాళన జరిగేదెప్పుడు! ఏ నదీపూజలు చేయని చైనాలో నదులెంత శుభ్రంగా ఉన్నాయో చూడండి!

కుంభమేళాల పేరుతో నది నీటిని విపరీతంగా కలుషితం చేస్తున్న తీరును మనం గమనిస్తూనే ఉన్నాము. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం కోట్లాది మంది ప్రజలు విరుచుకుపడుతున్నారు. ఈ కుంభమేళా సందర్భంగా స్నానాలు చేస్తే పొందే పుణ్యం గురించి, ప్రయోజనాల గురించీ ప్రభుత్వం విపరీతంగా ప్రచారం చేసింది. తొక్కిసలాటలో ముప్పయి మందికిపైగా ప్రాణాలు కూడా పోయాయి. ఇప్పటికే యాభై కోట్ల మంది జనం నదిలో మునిగిపోయారు. దీంతో నది నీటిలో స్థాయికి మించిన ఫీకల్ కోలీఫామ్ బ్యాక్టీరియా పెరిగిందని, స్నానానికి ఈ నీరు పనికిరాదని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నివేదికనిచ్చింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఎన్జీటీ కూడా కాలుష్యంపై ఆందోళన వ్యక్తం చేసింది. కానీ మన పేరుగాంచిన సనాతన ధర్మకుడు యోగీగారు, స్నానానికే కాదు, తాగడానికి కూడా అనుకూలమేనని దబాయిస్తున్నారు. "మిష్టర్ యోగి.. మీ మంత్రివర్గం మొత్తం కుంభమేళాలో స్నానం చేసిన నీటిని ఓ గ్లాస్ తాగి చూపించండ"ని ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సవాలు విసిరారు. కుంభమేళా ప్రారంభానికి ముందు త్రివేణి సంగమ నీటిని పరీక్షించి ఇచ్చిన నివేదికను చూపి, నీటిని తాగవచ్చని ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడు తున్నారు. యోగుల స్వచ్ఛ కాలుష్య ప్రచారాలు ఇలా ఉన్నాయి. దేశ ప్రజలకు మంచినీటిని అన్ని గ్రామాలకు అందించలేని నాయకులు, ప్రజల విశ్వాసాలను రాజకీయాలకు ఉపయోగించుకోవటానికి ఏ మాత్రం సంకోచించటంలేదు. అసత్య ప్రచారానికీ పూనుకొంటున్నారు. ఇప్పటికి కుంభమేళా నిర్వహణకు ఏడు వేల కోట్ల రూపాయిల్ని కేటాయించి ఖర్చు చేస్తున్నది ప్రభుత్వం. దీని చుట్టూతా పెద్ద ఆర్థిక వ్యాపారమూ సాగుతున్నది. ప్రయాగ్‌రాజ్‌లో మూడు లక్షల కోట్ల వ్యాపారం జరుగుతోందని తెలిసింది. వ్యాపారులకు లాభాలు, ప్రభుత్వ సొమ్ము అంటే ప్రజల సొమ్ము నదుల పాలు, నదులు కాలుష్యం పాలు, ఇదీ మేళా జనసందోహపు సమీకరణం! ఇంకోవైపు చూడండి. ఎండాకాలం కుండలూ, బిందెలూ పట్టుకుని మైళ్లకు మైళ్ల మంచినీటి కోసం జనం బారులు తీరుతుంటారు. ఇదీ మన దేశ పురోభివృద్ధి దశ. ఇప్పటికైనా మేల్కోవాలి!

## జనసేన పార్టీ లోకి జాయిన్ అయిన పలువురు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




అమలాపురం 10.03.2025 పల్నాడు జ్యోతి న్యూస్ జనసేన పార్టీ ఆవిర్భావ సభ కార్యకలాపాలు చర్చించుటకై అమలాపురం విచ్చేసిన రాష్ట్ర పౌర శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ వచ్చిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అల్లవరం మండలం అధ్యక్షుడు సాధనాల చిన్న సత్యనారాయణ తొక్కల సత్యనారాయణ ఇరువురు కాంగ్రెస్ పార్టీకి రిజైన్ చేసియున్నారు ఈరోజు నాదెండ్ల మనోహర్ గారి వద్ద జనసేన పార్టీలో జాయిన్ అయి ఇకనుంచి జనసేన పార్టీకి ఎంతో నమ్మకంగా కష్టించి పనిచేస్తామని పవన్ కళ్యాణ్ గారు ఆసియాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మా వంతుగా మేము జనసేన పార్టీకి జీవిత కాలం పనిచేస్తామని మనోహర్ గారి ముందు ప్రమాణ చేసి ఉన్నారు

# మనసులో మాట

## కవిత్వం - సౌందర్యం




మానవ సమాజం ఉన్నతిని మరింత పెంచేది సౌందర్య కవిత్వమా లేక కవిత్వ సౌందర్యమా ఏది ముందో ఏది వెనుకో కవిత్వ ప్రేమికులు, కవులు, విమర్శకులు తేల్చుకోవాలి. ఆ పిదపనే సాహిత్య సౌందర్య మూలాల అన్వేషణకు ఒక స్పష్టమైన తొవ్వ దారి దొరుకుతుంది. వర్తమాన కవిత్వం పోకడలను గమనంలోకి తీసుకుంటే అనేక అంశాలపై మరింత లోతైన చర్చ చేయవలసిన ఆవశ్యకత ఉందని అనిపిస్తున్నది.

పువ్వు పూయడం ఒక సౌందర్యం. ఆ పూలను తెంపుకొని స్త్రీలు కొప్పులో ధరించడం మరో సౌందర్యం. ఆ పూల మొక్కను పెంచి పెద్ద చేసి పూలను తెంపిన కూలీల చెమట శ్రమ సమాజ నిర్మాణ సౌందర్యం. ఇక్కడ మనం అంటే కవి ఏ సౌందర్యాన్ని ఆశిస్తున్నామన్నది, ఆస్వాదిస్తమన్నది ప్రధానం.దానికన్నా ముందు మనం తెలుసుకోవాల్సింది తేల్చుకోవాల్సింది మరొకటి ఉన్నది. అది సకల కళలు సమాజాన్ని ఊనిక చేసుకొని వికసిస్తాయా లేక సమాజం నుంచి మనిషిని విడదీసి కేవలం మనిషి ఉనికిని కేంద్రం చేసుకొని ఉత్పత్తి అవుతాయయా అనేది నేటి సాహిత్య కారుల ముందున్న ప్రశ్న. ఈ ప్రశ్నలను ఛేదించగలిగితే గానీ మిగతా విషయాలు అన్నీ దూద్ కా దూద్, పానీ కా పానీ, కుల్లం కుల్లా తెలుస్తుంది. ఈ చర్చ ఆది నుంచి ఉన్నప్పటికీ అంతిమంగా శ్రమ సౌందర్యమే పై చేయి సాధిస్తూ వస్తున్నది సామాజిక శాస్త్రవేత్తలు యోచించాల్సిన అవసరం ఉన్నది. ఆధునికత, ఆధునికాంతరవాదం, ద్రవాధునికత ఇలా అనేక వాదాలు కళలను ఆసరా చేసుకుని అనేకానేక దోరణులు, వాదాలు, చర్చలు విశ్లేషణలు కొనసాగించాయి.అయితే ఈ చర్చల విశ్లేషణ సారాంశమంతా ఉత్పత్తిలో జరిగిన మార్పు చేర్పుల యొక్క ఉపరితల అంశాలలో ఇమిడి ఉన్నాయి. అచ్చు యంత్రం సృష్టి ఆధునిక శాస్త్రీయ ఆవిష్కరణలకు అంకురార్పణ చేసింది. శాస్త్రజ్ఞులు మనిషి తద్వారా సమాజం సర్వతోముఖోన్నతి కోసం నూతన ఆవిష్కరణలను కనుగొన్నాడు.. అత్యాధునికత ఆలంబన మూలాలు కంప్యూటర్ కనుగొన్న తర్వాత ప్రారంభమైందని ఉజ్జాయింపుగా మన సామాజిక విశ్లేషకులు ఒక అంచనాకు వచ్చారు. మొత్తానికి మొత్తంగా చూస్తే పెట్టుబడి కేంద్రంగా మనిషి వలసలు నిరంతరంగా కొనసాగాయి. అలాగే వాటి వెంట కవిత్వమూ సకల సృజనాత్మక ప్రక్రియలు ప్రయాణించాయి. ఇవి కొన్నిసార్లు రాచరికానికి ఊడిగం చేస్తే మరికొన్నిసార్లు దేవాలయం చుట్టూ బాడుగకు వినిర్మితమైనవి. ఇలా ఆలోచిస్తే అక్షరాన్ని కొన్ని వర్గాలు తమ గుప్పిట్లో సంకెళ్లు వేసి కొన్ని వేల సంవత్సరాలు బంధించడం వలన ఇదంతా జరిగిందని అనిపిస్తున్నది. అక్షరాస్యులు, నిరక్షరాస్యుల మధ్య భేదాలు నిచ్చెన మెట్ల సమాజం ఆ వెంటే ఎక్కి వచ్చిన నిచ్చెనమెట్లను తన్నేసే తరం వచ్చింది. అంటే ఇక్కడే ఆధిపత్య కులాల ప్రాంతాల వారు ప్రయోజనాలు రక్షించుకునే విధంగా మిగితా ఉత్పత్తి కులాలకు మధ్య అంతరం అంటరానితనం ఏర్పచినారు. అంటే శ్రమ చేసేవారు కొందరైతే, కూర్చొని తినేవారు మరికొందరు ఈ సమాజాన్ని అవిచిన్నంగా ఏలారు. ఏది ఏమైనా పునాదిలో వచ్చిన ఉత్పత్తి సంబంధాల మార్పు ఉపరితలంలో కనబడుతున్న గందరగోళాలు అన్నిటికీ మనిషి లేక కవి కలత చెందే తక్షణ హృదయ స్పందన అయిన కవిత్వంలో ప్రతిబింబించాయి.ఇది ఏందని ప్రశ్నించిన మనిషి, కవి అన్ని కాలాలలో రాజ్యానికి కంటగింపుగా కనిపిస్తాడు. మతాలు, హింస, యుద్ధాలు, యుక్తులు, కుట్రలు, కుతంత్రాలు ప్రజ్వరిల్లాయి. మానవజాతి వికాస చరిత్రంతా భూమి ఉన్నవాడిదే ఆధిపత్యంగా కొనసాగింది.ఇదిగో ఇక్కడే శ్రమ, పెట్టుబడి, అదనపు విలువల మధ్య ఒక సంఘర్షణ వాతావరణం నెలకొన్నది. పెట్టుబడి లాభాపేక్షతో అనేక దేశాలకు విస్తరించింది. ఆ వెంటనే సుజనాత్మక ప్రక్రియలను విభజించే ఆధునికత, ఆధునికాంతరవాదం, ద్రవాదునికత వాదాలు అన్ని సామాజిక సందర్భాలను సామాజిక శాస్త్రజ్ఞులు విశ్లేషణాత్మకంగా అనేక నూతన విషయాలను సమాజం ముందు విపులంగా అరటిపండులా ఒలిచి పెట్టారు, వింగడించారు. రాచరికము మతం భూస్వామ్యము సోషలిజం ప్రజాస్వామ్యం పరిపాలన విధానాలు శాస్త్రీయంగా రాజనీతి శాస్త్రము తెలియజేసింది అలాగే ప్రజలు బానిసలు భూస్వామ్య కాలంలో వెట్టి కౌలు రైతులు కూలీలు అంతరాలు లేని సమాజం సోషలిజం ప్రజాస్వామ్యంలో పెట్టుబడిదారీ విధానం ముసుగులో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది.

# ఆయుష్

## రొమ్ము క్యాన్సర్‌కు ఈ ఆహారంతో చెక్



మహిళల ఆరోగ్యానికి ఏ ఆహారం తింటే మంచిది? అనే ప్రశ్నలు తలెత్తుతాయి. ప్రతి నెలా రుతుక్రమ సమస్యల్ని ఎదుర్కొనే మహిళలు ఎలాంటి ఆహారం తీసుకుంటే మంచిదో వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవలికాలంలో మహిళలు రొమ్ముక్యాన్సర్ బారినపడేవారు ఎక్కువగా ఉంటున్నారు. మరి వారు ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకుందామా?!

ఇటీవల కాలంలో మహిళలు ఆరోగ్యంపై కాస్తంత దృష్టి పెడుతున్నారు. ఉదయాన్నే వ్యాయామాల కోసం సమయం వెచ్చిస్తున్నారు. లేకపోతే వ్యాయామాలు చేయకపోయినా.. ఆహారంలో మార్పులు చేసుకుంటున్నారు. వాటిల్లో ప్రధానంగా చెప్పుకోవాలంటే.. పచ్చి ఆకుకూర ముక్కలు, నానబెట్టన చిరు ధాన్యాలు ముందు వరుసలో ఉంటున్నాయి. వీటిని రోజూ ఆహారంలో భాగంగా తీసుకుంటే.. మహిళలు రొమ్ము క్యాన్సర్ బారినపడకుండా ఉంటారని వైద్యులు సూచిస్తున్నారు. కూరగాయల ముక్కలు, నానబెట్టిన చిరుధాన్యాల్ని ఉదయాన్నే తీసుకుంటే%౯% మానసిక ఒత్తిడికి దూరంగా ఉంటారని వైద్యులు సూచిస్తున్నారు. అధిక రక్తపోటుకు గురికాకుండా ఉంటారు. మధుమేహులకు కూడా ఇవి మంచిది. ఎముకలకు బలాన్ని చేకూరుస్తాయి. వీటిని తీసుకుంటే త్వరగా బరువు తగ్గుతారు. అమెరికాలో 25 సంవత్సరాలు ఉన్న 25 వేల మంది మహిళలపై పరిశోధించగా.. వారు పచ్చి కూరగాయల ముక్కల్ని తీసుకుంటే.. అధిక బరువుకి దూరంగా ఉన్నారని తాజా అధ్యయనంలో తేలింది.

## పొటాటో రోజూ తింటే ఆరోగ్యకరమైనా?!



పొటాటో అంటే ఎవరికిష్టం ఉండదు చెప్పండి. మరీ ముఖ్యంగా చిన్నపిల్లలకి పొటాటోతో చేసిన ఏ వంటకమైనా ఎంతో ఇష్టంగా తింటారు. ఇక పెద్దవాళ్లు కూడా పొటాటో సలాడ్, ఫ్రెంచ్ ఫ్రైస్ ఇలాంటి రకరకాల వంటకాలతో దీన్ని రోజూ తింటూనే ఉంటారు. ఇలా బంగాళదుంపని రోజూ తింటే ఆరోగ్యానికి మంచిదా? కాదా? లేదా ఏవైనా అనారోగ్య సమస్యలు వస్తాయా? అని తెలుసుకోవాలనుందా? దీనికి వైద్యులు ఏం సూచిస్తున్నారంటే%౯?!

పొటాటోలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అలాగే ఐరన్, విటమిన్ సి, విటమిన్ బి6లు కూడా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికెంతో మేలు చేస్తాయి.

బంగాళదుంపల్ని నూనెలో డీప్ ఫ్రై చేసుకుని తినడం కన్నా.. వాటిని ఉడకబెట్టుకుని తింటే ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషియన్లు చెబుతున్నారు. నూనెలో వేయించిన పొటాటోని తీసుకుంటే శరీరంలో అనారోగ్యకరమైన కొవ్వు పేరుకుపోయే ప్రమాదం ఉంది. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు.

మీకు నీరసంగా ఉన్నప్పుడు ఉడకబెట్టిన బంగాళదుంపల్ని తీసుకుంటే తక్షణమే శక్తి వస్తుంది. ముఖ్యంగా పొటాటో మెదడు, ఎముకల ఆరోగ్యానికి ఎంతోమంచిది. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్న బంగాళదుంపల్ని మధుమేహ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహా మేరకే వాటిని తీసుకోవాలి.

## గొంతు గర గర పోవాలంటే

ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయి. ఈ సమయంలో బ్యాక్టీరియా మన శరీరంపై దాడికి సిద్ధమవుతుంది. ముఖ్యంగా గొంతు సమస్యలు తెగ ఇబ్బంది పెడతాయి. గొంతులో గరగరగా ఉందంటే మన శరీరంలోకి ఏవో బ్యాక్టీరియా ప్రవేశిస్తోందని, వాటిపై మన రోగ నిరోధక శక్తి పోరాడుతోందని అర్థం. జలుబు, జ్వరం, అలెర్జీలు, కాలుష్యం, పొగ వంటివి గొంతు గరగరకు దారితీస్తాయి. దీన్ని సులభంగా దూరం చేసుకోవాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి.

గోరు వెచ్చని పాలలో అర టీ స్పూన్ పసుపు వేసి తాగాలి. ఇలా చేస్తే గొంతులో గరగర మాయమవుతుంది.

అల్లాన్ని పేస్ట్ చేసి, దాల్చిన చెక్కను పొడి చేసి, వాటితో టీ పొడి కలిపి టీ పెట్టుకొని తాగాలి.




## టేస్టీ క్రిస్పీ దోసెలు




మనలో చాలా మంది టిఫిన్స్ అన్నింట్లోనూ దోశ అంటేనే ఎక్కువగా ఇష్టపడుతుంటారు. అయితే చాలా మంది సాదా దోశలే చేసుకుంటారు. మహా అయితే మసాలా, ఆనియన్ ఇలా ఎప్పుడూ వీటినే ట్రై చేస్తారు. వీటినే తినీ తినీ బోర్ కొట్టడం సహజం. అందుకే కాస్త కొత్తగా ట్రై చేస్తే రుచిగా ఉంటుంది. అలాంటి వాటిలో ఎగ్‌దోశ, సెట్ దోశ, సొరకాయ దోశ, రవ్వ దోశ ఇలా అనేక రకాల దోశలు ఉన్నాయి. వీటిని కాస్త వెరైటీగా స్పైసీ గార్లిక్ చట్నీతో ట్రై చేస్తే రుచి అద్దిరిపోతుంది. మరి ఇంకెందుకు ఆలస్యం ఈ దోశలకు కావాల్సిన పదార్థాలేంటో? ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకుందా%౯

స్పాంజ్ సెట్ దోశ

కావాల్సిన పదార్థాలు: ఒక కప్పు బియ్యం, పావు కప్పు మినపప్పు, ఒక టీ స్పూన్ మెంతులు, పావు కప్పు అటుకులు, రుచికి సరిపడా ఉప్పు, అర టీ స్పూన్ పసుపు, నెయ్యి.

తయారీ విధానం: ముందుగా ఒక గిన్నెలో బియ్యం, మినపప్పు, మెంతులు వేసి మూడు సార్లు కడిగి, అవన్నీ మునిగేటట్లుగా నీళ్లు పోసి మూడు గంటల పాటు నానపెట్టుకోవాలి. తర్వాత అటుకులు తీసుకొని ఒకసారి కడిగి నీళ్లు పోసి అరగంట నానపెట్టుకోవాలి. మూడు గంటల తర్వాత నానబెట్టిన బియ్యం, మినపప్పు, మెంతులు వడకట్టి మిక్సీలో వేసుకోవాలి. తర్వాత ఇందులోనే నానపెట్టిన అటుకులు నీళ్లతో మిక్సీలో వేసి దోశ పిండిలా గ్రైండ్ చేసుకోవాలి. అనంతరం గ్రైండ్ చేసిన పిండిని వేరే గిన్నెలోకి తీసి కాస్త ఉప్పు వేసి మూత పెట్టి మరో ఎనిమిది గంటలు పులియపెట్టాలి. తర్వాత ఒకసారి పిండిని బాగా కలిపి పసుపు, ఉప్పు వేసి మరోసారి బాగా కలపాలి. ఇప్పుడు స్టౌ ఆన్ చేసి దోశ పెనం పెట్టుకుని వేడి చేసుకోవాలి. వేడైన తర్వాత కాస్త పిండి వేసి దోశని మరీ పలచగా కాకుండా మందంగా వేసుకోవాలి. దోశ చుట్టూ కాస్త నెయ్యి వేసుకుని కాసేపు మూత పెట్టి ఉంచాలి. తర్వాత మూత తీసి తెరగేసి ఇంకో పక్క కూడా కాల్చుకుంటే ఎంతో టేస్టీ, సాఫ్టీ స్పాంజ్ సెట్ దోశ రెడీ!

రవ్వదోశజి

కావాల్సిన పదార్థాలు: బొంబాయి రవ్వ – కప్పు, బియ్యప్పిండి – కప్పు, మైదా – అర కప్పు, పెరుగు –అర కప్పు, జీలకర్ర – టీస్పూను, మిరియాల పొడి – ఒక చెంచా, ఉప్పు – తగినంత, సన్నగా తరిగిన ఉల్లిగడ్డలు – రెండు టేబుల్‌స్పూన్లు, పచ్చిమిర్చి తురుమ– రెండు టీస్పూన్లు, అల్లంతురుము – టీస్పూను, కొత్తిమీర తరుగు – రెండు టేబుల్‌స్పూన్లు, నూనె – కొద్దిగా, నీళ్లు – సరిపడా.

# ఓం అంతర్యామి

## ప్రేమతత్త్వమే పరమేశ్వరుడు



చాంద్రమానాన్ని అనుసరించి ప్రతి మాసంలో బహుళ చతుర్దశిని మాస శివరాత్రిగా పరిగణిస్తారు. మాఘ బహుళ చతుర్దశిని మహా శివరాత్రిగా... మహాపర్వంగా జరుపుకొంటారు.

ప్రేమతత్త్వమే పరమేశ్వరుడు

'శివ' అనే మాటకు 'మంగళం, క్షేమం, భద్రం, శాంతి, శుద్ధత' అనేవి ప్రధానమైన అర్థాలు. ఇవి ప్రతి ఒక్కరూ కోరుకొనే ప్రయోజనాలు. వాటిని ఆశించి శివుణ్ణి ఆశ్రయించడానికి, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందడానికి శివరాత్రి అనుకూలమైన రోజు. చాంద్రమానాన్ని అనుసరించి ప్రతి మాసంలో బహుళ చతుర్దశిని మాస శివరాత్రిగా పరిగణిస్తారు. మాఘ బహుళ చతుర్దశిని మహా శివరాత్రిగా... మహాపర్వంగా జరుపుకొంటారు.

26న మహాశివరాత్రి

శివుడు నిరాకారుడు, అలాగే సాకారుడు కూడా. నికారారుడని చెప్పడానికి లింగం ప్రతీక. అద్భుతమైన శివ తత్త్వాన్ని నిరాకారంగా ఉపాసన చేస్తే... అది లింగోపాసన. సాకారమైన దివ్యమంగళ విగ్రహోపాసనలో చంద్రశేఖరుడిగా, నాగాభరణ భూషితుడిగా, త్రినేత్రుడిగా, నీలకంఠునిగా... ఇలా అనేక రూపాలలో గోచరిస్తాడు. ఇవన్నీ శివచైతన్యాన్ని వ్యక్తం చేస్తాయి. జ్ఞానం, వైరాగ్యం, తపస్సు, అంతర్ముఖత్వం, కరుణ, త్యాగశీలత... ఇవన్నీ సగుణ రూపమైనా, నిర్గుణరూపమైన శివమూర్తిలో ఉండే లక్షణాలు. "ఆయన పరమ దయాళువు" అని సిస్టర్ నివేదిత వర్ణిస్తే... "శివుణ్ణి ఆరాధించడం అంటే శాంతాన్ని, సమత్వాన్ని, యోగాన్ని, నిరాడంబరతని ఆదర్శంగా భావించడమే. శాశ్వతమైన భారతీయ హృదయానికి సాకారమే శివుడు" అన్నారు స్వామి వివేకానంద. అటువంటి విశ్వగురువైన విశ్వనాథుణ్ణి ఆరాధించడానికి అనువైన రోజు... మహా శివరాత్రి. ఈ పర్వదినం గురించి ప్రసిద్ధమైన రెండు కథలు పురాణాల్లో ప్రాచుర్యం పొందాయి. ఒకప్పుడు ప్రళయకాలం ఆసన్నమవుతున్న తరుణంలో... పరాశక్తి అయిన సమస్త సృష్టి బీజాలను పోగు చేసింది, వాటిని తన ఒడిలో భద్రపరచి, పంచాక్షరీ జపం చేస్తూ... ధ్యాన నిమగ్నురాలయింది. పగలు, రాత్రీ అనేవి లేని ఆ స్థితిలో... ధ్యాన సమాధిలో ఉన్న పరమశివుడు కొంతకాలానికి కళ్ళు తెరిచాడు. ఎదురుగా ఉన్న కాత్యాయినిని చూసి విషయం తెలుసుకున్నాడు. ఆమెను సమాధి స్థితి నుంచి మేలుకొలిపి, ఆమె పోగు చేసిన బీజాల నుంచి తిరిగి సృష్టిని ప్రారంభించాడు. ఆ రోజు మాఘ బహుళ చతుర్దశి. ఆమె కోరిక ప్రకారం ఆ రోజు 'మహా శివరాత్రి'గా ముల్లోకాలలో ప్రాచుర్యం పొందుతుందని వరమిచ్చాడు.

# అమలాపురం జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





అమలాపురం. పలనాడు స్టాఫ్ రిపోర్టర్ జ్యోతి మార్చి 10:సమాజంలో మహిళలు ఉన్నత స్థానంలో ఉన్నారని, సృష్టి మనుగడకు కారణమైన మహిళ మహిళా శక్తితో ఆత్మవిశ్వాసంతో ఓర్పుతో నేర్పుతో సమాజానికి ఉపయోగపడాలని ,మహిళలు ఎటువంటి కిష్ట సమయంలోనైనా ఇంటిని సమాజాన్ని ముందుకు నడిపించగల సత్తా కలిగి ఉన్నారని అమలాపురం ఏరియా ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ అనూష అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమలాపురం లో ఈదరపల్లి లో గల జన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన మహిళ సదస్సులో డాక్టర్ అనూష ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ జి. కవిత మాట్లాడుతూ సమాజంలో మహిళను గౌరవించే సంప్రదాయం మన ఇంటి నుండి ప్రారంభం కావాలని మహిళలు ఉన్నతమైన వ్యక్తిత్వంతో పాటు ఆత్మవిశ్వాసం ఆత్మాభిమానం కలిగి ఉండి సమాజాన్ని మంచి మార్గంలో నడిపించాలని ఆమె కోరారు. మహిళా సదస్సుకు జన కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రోగ్రాం మేనేజర్ జి. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముమ్మిడివరం మదర్ థెరీసా మహిళా వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షురాలు మెండి కమల ఆధ్వర్యంలో 20 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం మెండి కమలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ మహిళల్లో చైతన్య తీసుకురావడానికి సేవా భావాన్ని పెంచడానికి ప్రతినెలాసేవా కార్యక్రమాలు నడక పోటీలు నిర్వహించినట్లు తెలిపారు.మండల లీడర్ సెల్ అథారిటీ ప్యానెల్ అడ్వకేట్ కే .శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా శక్తి సమాజానికి ఉపయోగపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జన కల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రోగ్రాం మేనేజర్ జి .శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న 20 మంది మహిళలను సన్మానించారు.కార్యక్రమంలో నడిపూడి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు బి.వి.వి సత్యనారాయణ,బులిటెల్ ఎడిటర్ జాలీ వాకర్ నడక కవి నల్లా నరసింహమూర్తి, కోశాధికారి కడలి సత్యనారాయణ ముమ్మిడివరం మహిళా క్లబ్ వైస్ ప్రెసిడెంట్ అత్తిలి లక్ష్మీప్రసన్న, ట్రెజరర్ మెండి మున్ని ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సత్య ప్రతాప్ కు పీహెచ్ డి డాక్టరేట్





అమలాపురం పలనాడు జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ మార్చి 10 “.:డా.గుడాల సత్య ప్రతాప్ పునరుత్పాదక ఇంధనం మరియు కృత్రిమ మేధస్సు రంగంలో చేసిన విశేష కృషికి గాను మలేషియాలోని లింకన్ విశ్వవిద్యాలయం నుండి ఇంజనీరింగ్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ యొక్క ప్రతిష్టాత్మక డిగ్రీని ప్రదానం చేశారు.”సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ,గ్రీన్ టెక్నాలజీస్‌తో రెన్యూవబుల్ ఎనర్జీ పవర్ సిస్టమ్స్ డిజైన్,అనాలిసిస్” పేరుతో అతని సంచలనాత్మక పరిశోధన,ఆధారిత ఆప్టిమైజేషన్ మరియు గ్రీన్ టెక్నాలజీలను పునరుత్పాదక ఇంధన వ్యవస్థల్లోకి చేర్చడానికి వినూత్న పద్ధతులను అన్వేషిస్తుంది.డా.ప్రతాప్ యొక్క పని శక్తి ఉత్పాదనలో సామర్థ్యం, ??విశ్వసనీయత మరియు స్థిరత్వాన్ని పెంపొందించడం,ప్రపంచ శక్తి సవాళ్లను పరిష్కరించడంలో మరియు కార్బన్ పాద ముద్రలను తగ్గించడంలో సహాయ పడటం లక్ష్యంగా పెట్టుకుంది.అధునాతన గణన నమూనాలు మరియు నిజ-సమయ అనుకరణల ద్వారా, అతని పరిశోధన అల్గారిథమ్‌లు ఎలా చేయగలదో విలువైన అంతర్దృష్టులను అందిస్తుంది,శక్తి డిమాండ్‌లను అంచనా వేయడం,వనరుల వినియోగాన్ని అనుకూలపరచడం,గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపరచడం.అతని పరిశోధనలు సౌర మరియు గాలి వంటి పునరుత్పాదక ఇంధన వనరులను నిర్వహించే విధానంలో విప్లవాత్మక మార్పులు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి,ఇది తెలివిగా,మరింత అనుకూల శక్తి పరిష్కారాలకు మార్గం సుగమం చేస్తుందన్నారు,డాక్టర్ గుడాల సత్య ప్రతాప్ తన కృతజ్ఞతలు తెలుపుతూ”ఈ ప్రయాణం సవాలుతో కూడుకున్నది మరియు ప్రతిఫలదాయకం.నా పిహెచ్‌డి సాధనలో నాకు లభించిన తిరుగులేని మద్దతు, మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహాన్ని నేను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను.నా గైడ్‌లు,క్రైట్ గ్రూప్ సహోద్యోగులు,స్నేహితులు మరియు కుటుంబ సభ్యులకు నా పూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు.డా.ప్రతాప్ యొక్క విశేషమైన విజయం పునరుత్పాదక శక్తి యొక్క పెరుగుతున్న రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా సమర్థవంతమైన మరియు పర్యావరణ అనుకూల సాంకేతిక పురోగతిని సృష్టించడంలో కృత్రిమ మేధస్సు యొక్క పాత్రను బలపరుస్తుంది,ఐదేళ్లపాటు కఠినమైన పరిశోధనలు మరియు అకడమిక్ సాధన లకు అంకితం చేసిన తర్వాత,అకడమిక్ ఎక్సలెన్స్‌కి పరాకాష్ట అయిన ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డి సాధించినందుకు,నేను థ్రిల్‌గా ఉన్నాను.ఈ అద్భుతమైన ప్రయాణం నాకు నైపుణ్యం, విజ్ఞానం, ఆవిష్కరణల పట్ల మక్కువతో సన్నద్ధ మయ్యిందని ప్రతాప్ తెలిపారు,కౌలాలంపూర్, మలేషియా,లింకన్ యూనివర్సిటీ కాలేజ్,మలేషియా, ప్రొఫెసర్ నార్మన్ మాడ్సెన్, ఛాన్సలర్,ప్రొఫెసర్ డాక్టర్ అమియా భౌమిక్, ప్రెసిడెంట్ మరియు వైస్ ఛాన్సలర్,డాటుక్ డాక్టర్ హజ్జా బీబీ ఫ్లోరిన అబ్దుల్లా,,ఛాన్సలర్ ప్రొఫెసర్ దివ్య మిధుం చక్రవర్తి,సెంటర్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ డైరెక్టర్,డా. మియాన్రథన్ జనరన్స్,ఏఐ కంప్యూటింగ్ మరియు మల్టీమీడియా.డా,సత్య ప్రతాప్ గుడాల,అతని అత్యుత్తమ విద్యా విషయక విజయాలకు గుర్తింపుగా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని ప్రదానం చేసిందన్నారు.

# దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత సావిత్రిబాయి పూలే



పీలేరు (అన్నమయ్య) :పలనాడు జ్యోతి: మహిళలపై జరిగే దురాచారాల నిర్మూలన కోసం పోరాడిన క్రాంతి జ్యోతి మాత సావిత్రిబాయి పూలే అని జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు తెలిపారు. సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం పీలేరులోని బాస్ ఆఫీసులో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కార్యవర్గ సభ్యులు ముల్లంగి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆమె వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు బాస్ నాయకులతో కలిసి సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మనుస్మృతి అమలు చేసిన దుర్మార్గపు చట్టాలను మంటలకు ఆహుతి చేసిన క్రాంతి జ్యోతి, భారత మహిళా తొలి ఉపాధ్యాయిని పూలే అని కొనియాడారు. అంతేకాకుండా ఆమె బాల్య వివాహాలు, సతీసహగమనం, అంటరానితనం వంటి దురాచారాల నిర్మూలనకు వీరోచిత పోరాటం సాగించారని, వితంతువుల పునర్వివాహానికై తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలేతో కలిసి పోరాడారని గుర్తు చేశారు. 1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ఏర్పాటుచేసి, ఆ పాఠశాలకు భారతదేశంలోనే తొలి ఉపాధ్యాయురాలుగా పని చేశారని అన్నారు. అదేవిధంగా జ్యోతిరావు పూలే- సావిత్రిబాయి పూలే దంపతులు శూద్రుల కోసం, మహిళల కోసం అనేక పాఠశాలలు స్థాపించి బహుజన వర్గాల్లో వెలుగులు నింపి వారి అభివఅద్ధికి తోడ్పాటు అందించారన్నారు. రైతులు, కార్మికుల మహిళా హక్కుల కోసం అన్ని రంగాల్లో సమానత్వం కోసం సమరం చేసిన క్రాంతి జ్యోతి మాతా సావిత్రిబాయి పూలే అని తెలియజేశారు. సమాజసేవలో తరించిన ఆమె ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలందిస్తూ, ఆమె కూడా ఆ వ్యాధి సోకి తుదిశ్వాస విడిచారని చెప్పారు.

# పూల్ సైడ్ స్వర్గం చూపిస్తున్న నటి



తెలుగులో వరుసగా యువహీరోల సరసన అవకాశాలు అందుకుంది ఉత్తరాది బ్యూటీ సోనారిక బదోరియా. తెలుగులో వరుసగా యువహీరోల సరసన అవకాశాలు అందుకుంది ఉత్తరాది బ్యూటీ సోనారిక బదోరియా. జాదుగాడు చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ, ఆ తర్వాత నాగశౌర్య సరసన నటించింది. బెల్లంకొండ స్పీడున్నోడు లోనూ సోనారికా నటించింది. ఈడోరకం ఆడోరకం లో మంచు హీరోతో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్ కి వెళ్లింది. ఇంద్రజిత్ అనే తమిళ చిత్రంలోనూ నాయికగా నటించింది. నిజానికి ఈ బ్యూటీ ఆరంభం టీవీ సీరియళ్లతో పాపులరైంది. హిందీలో హరహర మహదేవ్ సీరియల్ తో సోనారిక నటిగా మంచి పేరు తెచ్చుకుంది. ఇటీవల ఓటీటీలో అవకాశాలొస్తున్నాయని కథనాలొచ్చాయి. మరోవైపు సోనారిక సోషల్ మీడియాల్లోను స్పెషల్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా ఈ బ్యూటీ బికినీ ట్రీట్ యువతరంలో చర్చగా మారింది. అద్భుతమైన ఆనందాలతో పూల్ సైడ్ ప్యారడైజ్ అంటూ అందమైన బ్లూ స్విమ్ సూట్ ఫోటోగ్రాఫ్స్ ని షేర్ చేసింది. పూల్ లో ఈతకు వెళుతున్న ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి.. సోనారిక స్లైస్-ఆఫ్-లైఎ సిరీస నో కిడ్డింగ లో నటించిన సోనారిక కరణ్ (రజ్దాన్) సర్ చిత్రం హిందుత్వ%-%లో నటించింది. లక్నో బ్యూటీ సోనారికకు బిజనెస్ మేన్ వికాష్ పరషార్ తో ఇంతకుముందు నిశ్చితార్థమైంది. ఈ జంట ఫోటోలు కూడా అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. తొమ్మిదేళ్ల ప్రేమాయణం తర్వాత సోనారిక తన చిరకాల ప్రియుడు వికాస్ పరాశర్‌ను 2024 ఫిబ్రవరి 18న వివాహం చేసుకుంది. రణతంబోర్‌లోని నహర్‌గఢ్ ప్యాలెస్‌లో హిందూ సాంప్రదాయంలో ఈ జంట వివాహం జరిగింది. అందుకు సంబంధించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి.

# విలన్లకే భయం పుట్టించే అర్జున్ సర్కార్ అర్జున్ సర్కార్

అనే పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా, నాని తన అగ్రెసివ్ యాటిట్యూడ్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. నేచురల్ స్టార్ నాని ప్రతీ సినిమాతో కూడా డిఫరెంట్ కంటెంట్ తో సర్ ప్రైజ్ చేస్తున్నాడు. ఎలాంటి సినిమా చేసినా కూడా అందులో ఏదో ఒక కొత్త పాయింట్ ఉండాల్సిందే. అయితే ఈసారి హిట్ 3లో నాని ఎంచుకున్న పాత్ర ఊహాలకందని ఊచకోత తరహాలో ఉన్నట్లు అనిపిస్తోంది. అర్జున్ సర్కార్ అనే పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా, నాని తన అగ్రెసివ్ యాటిట్యూడ్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. అతని లుక్, బాడీ లాంగ్వేజ్, ఎక్స్‌ప్రెషన్స్ మొత్తం కొత్తగా ఉన్నాయి. నేడు నాని పుట్టినరోజు సందర్భంగా రిలీజైన టీజర్‌లో నాని ఊచకోత అంటే ఏంటో చూపించాడు. కాశ్మీర్ బ్యాక్ డ్రాప్స్, టెర్రర్ అలాగే మర్డర్ మిస్టరీ లాంటి అంశాలు గట్టిగానే ఉన్నట్లు అర్థమవుతుంది. దర్శకుడు శైలేష్ కొలను ఈసారి హిట్ సిరీస్ ను యాక్షన్ బ్యాక్ డ్రాప్ గట్టిగానే ప్లాన్ చేసినట్లు అర్థమవుతుంది. ఇక అతని లాటికి దొరికితే విలన్స్ కు కష్టమే అన్నట్లు క్యారెక్టర్ ను హైలెట్ చేశారు. మొదటి సారి చూసిన వెంటనే, నాని స్క్రీన్ ప్రెజెన్స్ ఎంత పవర్‌ఫుల్‌గా ఉందో స్పష్టంగా తెలుస్తోంది. తెల్లటి సూట్, బ్లాక్ బో టై, చేతిలో రక్తం అంటిన కత్తి ఈ లుక్ చూసినవాళ్లలో వణుకు పుట్టించేలా ఉంది. నాని ఈ సినిమాలో విలన్లను తరిమికొట్టడమే కాదు, వాళ్లు అనుకున్నది కన్నా పదింతలు భయంకరంగా బదులిచ్చే పోలీస్‌గా మారాడు. టీజర్‌లో నాని వేసే ప్రతి స్టెప్, చూపించే ప్రతి ఎక్స్‌ప్రెషన్ ఒక రేంజ్‌లో ఉంది. ప్రత్యేకంగా ఫైట్ సీక్వెన్స్ అయితే ఈ సినిమాలో హైలైట్‌గా నిలిచేలా ఉంది. నాని ఈ రేంజ్‌లో యాక్షన్ చేయడం, విలన్లను చూస్తూ సరిగ్గా స్టైల్ ఇస్తూ దాడి చేయడం, టీజర్ మొత్తాన్ని హై ఓల్టేజ్ స్థాయిలో ఉంచింది. హిట్ 3 కేవలం ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మాత్రమే కాదు, ఒక బ్రూటల్ యాక్షన్ మూవీ అని చెప్పకనే చెప్పింది. హిట్ ఫ్రాంచైజ్‌లో ఇదే మోస్ట్ వయలెంట్ చాప్టర్ అని టీజర్ ద్వారా స్పష్టమవుతోంది. దర్శకుడు శైలేష్ కొలను ఈసారి కథను మరింత హార్డ్ హిట్టింగ్‌గా తీసుకువచ్చినట్లు అర్థమవుతోంది. హిట్ 1, 2లతో పోలిస్తే, ఈ సినిమాలో యాక్షన్ కూడా డబుల్ అయింది. ఒక కేసును చేదించడంలో అర్జున్ సర్కార్ ఎంతవరకు వెళ్తాడో, ఎంత కఠినంగా వ్యవహరిస్తాడో టీజర్ చూపిస్తోంది. ఈ సినిమాను ప్రశాంతి త్రిపిర్నేని భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ప్రతి షాట్‌లోనూ గ్రాండ్‌నెస్ కనిపిస్తుంది. టీజర్‌లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సినిమాటోగ్రఫీ అన్ని హై క్వాలిటీ టెక్నికల్ వర్క్‌ను ప్రతిబింబిస్తున్నాయి. నాని హిట్ 3లో అందించే థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ వేరే స్థాయిలో ఉంటుందని చెప్పవచ్చు. ఇక హిట్ 3 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. ఇక టీజర్ కంటే సినిమా ఇంకెంత వయలెంట్‌గా, థ్రిల్లింగ్‌గా ఉండబోతుందో చూడాలి.




# అనుపమ ఫ్యాన్స్ అప్సెట్ లో ఉన్నారెందుకు..?



మలయాళ భామ అనుపమ పరమేశ్వరన్ టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోవాల్సిన రేంజ్ ఉన్నా కూడా ఆమె ఆ రేంజ్ లో వెళ్లలేకపోయింది. మలయాళ భామ అనుపమ పరమేశ్వరన్ టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోవాల్సిన రేంజ్ ఉన్నా కూడా ఆమె ఆ రేంజ్ లో వెళ్లలేకపోయింది. చేస్తున్న సినిమాలు కూడా ఆమె స్థాయికి తగినవి కాదని కూడా ఆమె ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. అనుపమ కెరీర్ స్టార్టింగ్ లోనే మంచి సినిమాలు చేసింది. అంతేకాదు అప్పట్లో కాస్త బొద్దుగా కనిపించిన అమ్మడు ఆడియన్స్ ని ఆకట్టుకుంది. ఐతే స్లిమ్ గా అవ్వాలన్నది తన ఆలోచనో లేదా ఎవరైనా సలహా ఇచ్చారో కానీ అమ్మడు ఎప్పుడైతే స్లిమ్ గా మారిందో ఆమెకు ఛాన్స్ లు కూడా కరువయ్యాయి. ఆశించిన పాత్రలు రాక చేసేది ఏమి లేక వచ్చిన సినిమాలనే చేస్తుంది అనుపమ. తెలుగులో రవితేజ లాంటి స్టార్స్ తో ఛాన్స్ అందుకున్నా లక్ కలిసి రాలేదు. ఇక తమిళ్ లో అమ్మడు యువ హీరోల సరసన నటిస్తుంది. లేటెస్ట్ గా ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో నటించింది అనుపమ. అందులో అనుపమ ఫస్ట్ హాఫ్ వరకు హీరోయిన్ గా కనిపించినా సెకండ్ హాఫ్ అది సపోర్టింగ్ రోల్ లా అనిపిస్తుంది. అనుపమతో పాటు ఈ సినిమాలో నటించిన కయదు లోహర్ స్క్రీన్ ని ఎట్రాక్ట్ చేసింది.




# ఆ మూడు సినిమాలతో యష్ గేమ్ ఛేంజ్?



కేజీఎఫ్ ఫ్రాంచైజీ అపూర్వమైన విజయం యష్ కెరీర్‌ను మార్చడమే కాకుండా కన్నడ చిత్ర పరిశ్రమలోనే గర్వం, ఆశయాన్ని నింపింది. రొటీనిటీని బ్రేక్ చేయడమే హీరోయిజం ఈరోజుల్లో. అలాంటి రొటీనిటీని బ్రేక్ చేసాడు కాబట్టే ప్రభాస్ ని ప్రపంచం గుర్తుంచుకుంది. అతడిని పాన్ ఇండియన్ స్టార్ ని చేసి నెత్తిన పెట్టుకున్నారు జనం. కన్నడ ఇండస్ట్రీ నుంచి యష్ అలాంటి గుర్తింపు సంపాదించాడు. బాలీవుడ్ టాలీవుడ్ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తూ కన్నడ ఇండస్ట్రీ నుంచి కేజీఎఫ్ 1, కేజీఎఫ్ 2 చిత్రాలు సాధించిన ఘనవిజయాలు సర్వత్రా ఆసక్తిని పెంచాయి. ఒకే ఒక్క కేజీఎఫ్ కన్నడ సినిమా గురించి జాతీయ స్థాయిలో చర్చించుకునేలా చేసింది. కేజీఎఫ్ ఫ్రాంచైజీ అపూర్వమైన విజయం యష్ కెరీర్‌ను మార్చడమే కాకుండా కన్నడ చిత్ర పరిశ్రమలోనే గర్వం, ఆశయాన్ని నింపింది. 2018లో ‘కేజీఎఫ్ : చాప్టర్ 1’ విడుదలైన తర్వాత యష్ పాన్-ఇండియా స్టార్ గా ఆవిర్భవించాడు. అతడు తన నటనతో అందరి మనసులు గెలుచుకున్నాడు. కన్నడ ఇండస్ట్రీకి అతి పెద్ద పాన్ ఇండియన్ ఆశా ద్వీపంగా కనిపించాడు. జాతీయ వేదికపై అంతగా గుర్తింపు లేని కన్నడ ఇండస్ట్రీకి రాకింగ్ స్టార్ యష్, ప్రశాంత్ నీల్ వల్ల గుర్తింపు వచ్చిందనడంలో సందేహం లేదు. ఈ కీర్తిని మరింత ఎత్తులకు చేర్చడానికి యష్ అవిశ్రాంతంగా శ్రమిస్తున్నాడు. కేజీఎఫ్ , కేజీఎఫ్ 2 తర్వాతా యష్ తెలివైన అడుగులు వేస్తున్నాడు. అతడు టాక్సిక్, రామాయణం లాంటి వైవిధ్యమైన సినిమాలను ఎంపిక చేసుకున్నాడు. కేజీఎఫ్ తో వచ్చిన సూపర్‌స్టార్‌డమ్ ను కిందికి లాక్కెళ్లే ప్రాజెక్టులను అతడు ఎంపిక చేయలేదని ఈ లైనప్ చెబుతోంది. అతడు నటిస్తున్న టాక్సిక్, రామాయణం ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ చిత్రాల జాబితాలో ఉన్నాయి. టాక్సిక్, రామాయణం తర్వాత కేజీఎఫ్ 3 కోసం ప్రణాళికలు రచిస్తున్నాడు. యష్ బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా కొత్త సినిమా అవకాశాలను కూడా అన్వేషిస్తున్నాడు. అతడి ఎంపికలు ప్రత్యేకమైనవి. భారతీయ సినిమా పరిధులను విస్తరింపజేసే ఆలోచనలు యష్ కు ఉన్నాయి. బాక్సాఫీస్ గణాంకాలకు మించి, అతని ప్రయాణం అభిరుచి, పట్టుదల గురించి ఇప్పుడు ప్రతి ఒక్కరూ చర్చిస్తున్నారు. యష్ భవిష్యత్ లో రాజమౌళి, లక్ష్మణ్ ఉటేకర్ (చావా, యూరి చిత్రాల దర్శకుడు) వంటి దర్శకులతో పని చేయాలని భావిస్తున్నట్టు తెలిసింది. సరిహద్దులు దాటి ప్రణాళికల్ని విస్తరించడం ఎలానో యష్‌కు తెలుసు.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)